మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

సోమవారం 3 ఫిబ్రవరి 2025 పేజీలు 8

# ఈనెల 10న సోమవారం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి అచ్చంపేటలో ఉచిత కంటి చికిత్స (ఆపరేషన్ల) శిబిరము




**అచ్చంపేట మేజర్ న్యూస్ :** ఈ నెల 10 న సోమవారం ఉదయం 9 30 గంటల నుండి మధ్యాహ్నం 12 :00 గంటల వరకు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి అచ్చంపేటలో జిల్లా అంధత్వ నియంత్రణ సంస్థ మరియు కందూరు రాంరెడ్డి లయన్స్ కంటి ఆసుపత్రి ఏనుగొండ మహబూబ్ నగర్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్ల శిబిరము ఏర్పాటు చేయనున్నట్లు ఆదివారం రిటైర్డ్ ఆప్తలిక్ వైద్యులు సిహెచ్ గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరంలో కంటి పరీక్షలు జరిపి కంటి ఆపరేషన్ కు అవసరమైన వారిని గుర్తించి వెంటనే కంటి ఆపరేషన్ల నిమిత్తమై ప్రత్యేక వాహనంలో కందూరు రామ్ రెడ్డి లయన్స్ కంటి ఆసుపత్రి కి తీసుకొని వెళ్లి ఆపరేషన్ల తర్వాత తిరిగి అచ్చంపేటలోవదిలి పెట్టడం జరుగుతుందని నియోజకవర్గంలోని మీ గ్రామాలలో కంటి విషయంలో ఎవరైనా బాధపడితే వారిని అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి పంపవలసినదిగా కోరారు. ఉచిత కంటి ఆపరేషన్ల కొరకు వచ్చేటప్పుడు తీసుకు రావలసిన పత్రాలు : రేషన్ కార్డు జిరాక్స్ లేదా ఓటర్ ఐడి కార్డు జిరాక్స్, ఆరోగ్యశ్రీ కార్డు జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, బీపీ షుగర్ టెస్ట్ చేయించుకున్న రిపోర్టులు, సెల్ నెంబర్ వెంట తెచ్చుకోవాలన్నాం.

# జోగులాంబ జిల్లా పేరు రాష్ట్రం దేశ స్థాయిలో గుర్తింపు తేవాలి

## - జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్





**అలంపూర్ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా క్రికెట్ రంగంలో ఉత్తమ ప్రతిభను కనబరిచి, రాష్ట్రం, దేశ స్థాయిలో గుర్తింపు పొందేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో షేర్ అలీ ప్రీమియర్ లీగ్ %-% సీజన్ 2 క్రికెట్ పోటీలను జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా నైపుణ్యం సాధించాలని సూచించారు. గ్రామీణ స్థాయిలో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు గ్రామాల్లో ఏర్పాటు చేసిన క్రీడా మైదానాల్లో ప్రతిరోజూ శిక్షణ తీసుకోవాలని సూచించారు. గద్వాల్ జిల్లాలో ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలికితీసేందుకు షేర్ అలీ ప్రీమియర్ లీగ్ పోటీలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని అన్నారు. ఫిబ్రవరి 2 నుండి 9 వరకు జరిగే ఈ టోర్నమెంట్‌లో మొత్తం ఆరు జట్లు పోటీ పడుతున్నట్లు తెలిపారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓడిపోయిన వారు నిరుత్సాహపడకుండా మళ్లీ గెలిచేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం క్రికెట్ పోటీలను ప్రారంభించేందుకు శాంతి ప్రతీకలైన పావురాలను ఆకాశంలోకి వదిలి, స్వయంగా బ్యాటింగ్ చేసి తొలి బంతి ఆడారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మల్లికార్జున్, జిల్లా యువజన మరియు క్రీడల అధికారి జితేందర్, న్యాయవాది భీమ్సేన్ రావు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# 5,6 తేదిల్లో 'సుద్దాల హనుమంతు సంస్కృతికోత్సవాలు



**పాలమూరు మేజర్ న్యూస్:** యువతలోని సృజనను వెలికి తీ సేందుకు ఈ నెల 5,6 తేదిల్లో సుద్దాల హనుమంతు సంస్కృతికోత్సవాలను నిర్వహిస్తున్నామని కమిటీ గౌరవాధ్యక్షులు డా. మధుసూదన్ రెడ్డి, అధ్యక్షులు బెక్కం జనార్ధన్ వెల్లడించారు. స్థానిక సుశ్రుత ప్రజా వైద్యశాలలో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలోవారు మాట్లాడారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానం లో సాంస్కృతిక ఉత్సవాలకు జూనియర్, డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్యాలు, విద్యార్థుల నుంచి మంచి స్పందన వస్తుందన్నారు. బతుకమ్మ, కోలాటం, కవి సమ్మేళనం అంశాల్లో వయోధికులకూ అవకాశం ఇవ్వనున్నట్లు వారు తెలిపారు. జానపద నృత్యాలు, వెస్ట్రన్ డాన్స్, కోలాటం, బతుకమ్మ, జానపద గేయాలు, ఏకపాత్రాభినయం, లఘు నాటికలు, చిత్రలేఖనం అంశాల్లోను పోటీలు ఉంటాయని వెల్లడించారు. ఈ సమావేశంలో సుద్దాల హనుమంతు సంస్కృతిక ఉత్సవాల వేదిక ప్రధాన కార్యదర్శి వి.కురుమూర్తి, ఉపాధ్యక్షులు కురుమయ్య, ప్రమోద్, రాములు, కార్యదర్శులు ప్రశాంత్, భరత్ పాల్గొన్నారు.

# నేడు జోగులాంబ అమ్మవారి నిజరూప దర్శనం

- అంగరంగ వైభవంగా అమ్మవారి బ్రహ్మోత్సవాలు ఏర్పాట్లు
- ప్రతి ఇంటి నుండి కలుషితమును తీసుకురావడానికి సిద్ధమైన భక్తులు
- భక్తులకు అండదానాన్ని ఏర్పాటు చేస్తున్న జోగులాంబ సేవ సమితి



**అలంపూర్ మేజర్ న్యూస్ :** అష్టదశ శక్తి పీఠాలలో ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ దేవి దక్షిణ కాశీగా పిలవబడే బాల బ్రహ్మేశ్వర స్వామి పుణ్యక్షేత్రాలలో నేడు జోగులాంబ దేవి అమ్మవారి నిజరూప దర్శనం భక్తులకు దర్శించుకునే భాగ్యం కల్పిస్తున్నారు. వసంత పంచమి సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని ఏకైక 5వ శక్తి పీఠంగా విరాజిల్లుతున్న జోగులాంబ దేవి అమ్మవారి దర్శనం కొరకు వివిధ రాష్ట్రాల నుండి ఆంధ్రప్రదేశ్ కర్ణాటక మహారాష్ట్ర తెలంగాణ రాష్ట్రాల నుండి లక్షలాదిమంది భక్తులు అమ్మవారిని దర్శించుకోవడానికి తరలి రావడం జరుగుతుంది. ప్రతి సంవత్సరం అలంపూర్ పట్టణ కేంద్రంలోని ప్రతి ఇంటి నుండి కలశాలను తీసుకురావడానికి పెద్ద ఎత్తున భక్తులు సిద్ధమవుతున్నారు. అలంపూర్ మండలంలోని వివిధ గ్రామాల నుండి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో కలశాలను తీసుకువచ్చి అమ్మవారి కి అందించే విధంగా ఒక పెద్ద పండుగ వాతావరణం సన్నిధిలో జరగబోయే జోగులాంబ దేవి అమ్మవారి నిజరూప దర్శనం అమ్మవారిని దర్శించుకోవడం ఎంతో పుణ్యఫలం అని భక్తులు నమ్మకం. ప్రతి సంవత్సరం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో జోగులాంబ దేవి అమ్మవారి నిజరూప దర్శనం ఏర్పాట్లను భక్తులు దర్శించుకునే విధంగా సిద్ధం చేశారు. ప్రతి సంవత్సరం జోగులాంబ దేవి అమ్మవారి నిజరూప దర్శనంలో భాగంగా ప్రతి ఇంటి నుండి అమ్మవారికి చీర పసుపు ,కుంకుమ లను ,అందజేయడం జరుగుతుంది.

**జోగులాంబ సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం :** నేడు వసంత పంచమి సందర్భంగా జోగులాంబ దేవి అమ్మవారి నిజరూప దర్శనానికి వచ్చే భక్తుల కొరకు ప్రతి సంవత్సరం జోగులాంబ సేవా సమితి ఆధ్వర్యంలో వేలాది మంది భక్తులకు అన్నదాన కార్యక్రమము ఉచితంగా ఏర్పాటు చేశారు. ఈ అన్నదాన కార్యక్రమంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా ప్రతి ఒక్క భక్తుడు భోజనం చేసే విధంగా సేవాసమితి ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లను సిద్ధం చేశారు. **భారీ పోలీసు బందోబస్తు :** అష్టాదశ శక్తి పీఠాలలో ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ దేవి అమ్మవారి నిజరూప దర్శనం సందర్భంగా లక్షలాది మంది భక్తులు అమ్మవారి దర్శనానికి వస్తున్నాడంతో జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ టీ శ్రీనివాస్ రావు ఆదేశాల మేరకు అలంపూర్ ఎస్సై వెంకటస్వామి ఆధ్వర్యంలో, ఒక సీఐ నలుగురు, ఎస్ఐలు, 67 మంది పోలీసులు, బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. అమ్మవారి దర్శనం చేసుకునే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పోలీసులు తగు సూచనలు సలహాలతో భక్తులు దర్శనం చేసుకునే విధంగా విధులను నిర్వహించడం జరుగుతుంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా క్యూలైన్లో ప్రశాంత వాతావరణంలో భక్తులు అమ్మవారిని దర్శించుకునే విధంగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆలయాలకు వచ్చే విఐపి లకు ప్రత్యేక ఏర్పాట్లను ఆలయ అధికారులు ఏర్పాటు చేయడం జరిగింది.

## లక్ష్మారెడ్డి పుట్టినరోజుకు యువత భారీగా రావాలి



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** నేడు మాజీ మంత్రివర్యులు లక్ష్మారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని,మండల పరిధిలోని అన్ని గ్రామాల బిఆర్ఎస్ పార్టీ యువత జడ్చర్ల పట్టణంలోని ప్రేమ్ రంగా గార్డెన్ లో జరిగే జన్మదిన వేడుకలకు భారీగా హాజరై,రక్తదాన శిబిరంలో పాల్గొని లక్ష్మారెడ్డి పుట్టినరోజు వేడుకలను విజయవంతం చేయవలసిందిగా మండల బిఆర్ఎస్ యువత అధ్యక్షులు మెండే శ్రీనివాస్ యాదవ్ మండల బిఆర్ఎస్ యువతను కోరారు.

## ఆగిర్యాల్ చాంపియన్స్ ట్రోఫీ సీజన్-2 విజేత కొల్లూరు



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** ఆగిర్యాల్ చాంపియన్స్ ట్రోఫీ సీజన్-2ను మండల పరిధిలోని కొల్లూరు గ్రామ క్రీడాకారులు మొదటి స్థానం కైవసం చేసుకోగా, కేశవరావుపల్లి గ్రామ క్రీడాకారులు రెండో స్థానంలో నిలబెట్టుకున్నారు. మొదటి బహుమతి కొల్లూరు టీంకు రూ.30,000లను షాద్ నగర్ మాజీ శాసనసభ్యులు అంజయ్య యాదవ్ అందించగా,రన్నర్ గా నిలిచిన కేశవరావుపల్లి టీంకు రూ.20,000లను ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి అందించారు.ఈ కార్యక్రమంలో రమేష్ యాదవ్, నర్సింహాచారి, శ్రీనివాస్ యాదవ్, తలారి రవి, రాజు, మల్లేష్, మసీన్, క్రీడాకారులు, క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్లకు మూటలు సామాన్యులకు మాటలు మాటల గారడి బడ్జెట్ సిపిఎం పార్టీ




**అచ్చంపేట మేజర్ న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఐ ఎం ఆధ్వర్యంలో అచ్చంపేట పట్టణం అంబేద్కర్ చౌరస్తాలో కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కు వ్యతిరేకంగా ఆదివారం ప్లే కార్డ్స్ లతో తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్ దేశా నాయక్ మండల కార్యదర్శి ఎస్ మల్లేష్ మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నిర్మల సీతారామన్ ఎనిమిదవ సారి కేంద్ర బడ్జెట్ను ప్రవేశ పెట్టడం జరిగిందని, ఈ బడ్జెట్ అంతా కూడా ఆదానీ,అంబానీ కార్పొరేట్ కను సన్నలలోనే బడ్జెట్లో ప్రవేశపెట్టడం జరిగిందని,తెలంగాణ రాష్ట్రానికి మొండి చేయి చూపించినారని,ఎనిమిది మంది ఎంపీలు,ఇద్దరూ కేంద్ర మంత్రులు, ఉన్నా బిజెపి వాళ్లు రాష్ట్రానికి పైసా నిధులు తేలేకపోయారని విమర్శించారు. వ్యవసాయ కూలీలకు, రైతులకు, కార్మికులకు, మధ్యతరగతి ప్రజలకు మేలు చేయనటువంటి బడ్జెట్ ఇది అన్నారు. మహబూబ్నగర్ జిల్లాకు రైల్వే లైన్ కోసం బడ్జెట్లో ఊసే లేనటువంటి పరిస్థితి ఉంది అన్నారు. ఈ బడ్జెట్ను ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు ఏ. నిర్మల, సైదమ్మ, పార్వతమ్మ, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎండి సయ్యద్,సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు బి. రాములు, శివకుమార్, చిన్నయ్య, సురేష్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్ లో తెలంగాణకు మొండి చేయి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని సిపిఎం నేత మండ్లఆంజనేయులు అన్నారు విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్ ప్రజా వ్యతిరేకమైనది రైతులు వ్యవసాయ ఉపాధి కార్మికులు అసంఘటిత రంగా కార్మికులకు పేద విద్యార్థి యువకులకు ఈ బడ్జెట్లో అన్యాయం జరిగిందని నిధులు కేటాయింపులు జరిగాయని తెలిపారు ఆహార భద్రతకు నిధులు తగ్గించార నీ ఇది ముమ్మాటికి ప్రజా వ్యతిరేక ప్రభుత్వం అని తెలిపారు తెలంగాణ రాష్ట్రంలో 8 మంది ఎంపీలు ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక కేటాయింపులు కేటాయించకపోవడం బాధాకరమని అన్నారు కేంద్ర ప్రభుత్వం మరోసారి తెలంగాణ రాష్ట్రానికి ఐఐఎం ఐఐటి సైనిక పాఠశాలలు కేంద్ర విద్యా సంస్థలు రాష్ట్రానికి రావాల్సి ఉండగా కేంద్ర విద్యా సంస్థలను కేటాయించకుండా మరోసారి తెలంగాణ విద్యార్థుల పట్ల సవితి తల్లి ప్రేమను చూపించిందని కార్పొరేటర్లకు బడాపెట్టదారులకు అనుగుణంగా కేంద్ర బడ్జెట్ ఉందని వివరించారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న అభిమన్యు రెడ్డి.



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** రాజాపూర్ మండలంలోని తిరుమలాపూర్ గ్రామం యేన్నం కుమార్ కూతురు సాయి సృజన వివాహ వేడుకల్లో పాల్గొని,నూతన వధూవరులను శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి.ఈ కార్యక్రమంలో పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు,పలువురు నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారుల భద్రతకే డ్రంక్ అండ్ డ్రైవ్



**నాగర్ కర్నూల్, మేజర్ న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఆదివారం సాయంత్రం ట్యాంక్ బండ్ పై స్థానిక ఎస్సై గోవర్ధన ఆధ్వర్యంలో ఏఎస్ఐ నిరంజన్ రెడ్డి టీం ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ చేపట్టారు వాహనదారులు నుంచి ఆర్సీలు ,డ్రైవింగ్ లైసెన్స్, పత్రాలను పరిశీలించారు మద్యం సేవించి వాహనాలు నడిపిస్తే ప్రమాదాలు జరుగుతాయని దీనివల్ల కొన్ని కుటుంబాలు తీవ్ర నష్టాలకు గురై కోలుకోలేకుండా ఉన్నారని మద్యం సేవించి వాహనాలు నడిపిస్తే కేసులు తప్పవని అలాగే తల్లి తండ్రులు చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని అధిక వేగంతో వాహనాలు నడపరాదని కోరారు.

# శుద్ధ జలాన్ని ప్రారంభించిన లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్.





**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట మండల పరిధిలో గల శ్రీశైలం ఉత్తరముఖ ద్వారమైన శ్రీ ఉమామహేశ్వర పుణ్యక్షేత్రంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ గవర్నర్ కోటేశ్వర రావుతో శ్రీ ఉమా మహేశ్వర దేవస్థానం వద్ద ప్రకృతి ద్వారా లభించిన స్వచ్ఛమైన, శుద్ధ మైన, పూర్తి స్థాయిలో చెట్లల్లో, కొండల మధ్య ప్రవహిస్తూ వచ్చే శుద్ధ మైన నీరును ప్రజలందరికీ అందించాలన్న ఉద్దేశం తో అచ్చంపేట మండల పరిధిలోని శ్రీ ఉమా మహేశ్వర దేవస్థాన చైర్మెన్ మాధవ రెడ్డి ద్వారా వాటర్ బాటిల్స్ దేవస్థాన లేబుల్తో ప్రారంభించ శనివారం సాయంత్రం ప్రారంభించారు. ఈ వాటర్ బాటిల్స్ త్వరలో ప్రజలందరూ, భక్తులు, వినియోగించు విధంగా అందుబాటు లోకి తెస్తామని చైర్మెన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ జిఈటి కోఆర్డినేటర్ యాదయ్య , డిస్ట్రిక్ట్ కేబినెట్ సెక్రెటరీ సత్య నారాయణ, రీజియన్ చైర్మెన్ తెప్ప శ్రీను,,జోన్ చైర్మెన్ రఘుపతి రెడ్డి, శివ్వ శ్రీను, ఆలయ యువ శ్రీనివాసరావు , దేవస్థాన డైరెక్టర్ వాడకట్టు వినోద్, పవన్ మరియులయన్స్ క్లబ్ అధ్యక్షులు మోక్తాల వెంకటేష్ సెక్రెటరీ పోల శ్రీనివాస్, ట్రే సరర్ శివశంకర్, సీనియర్ లయన్ మెంబర్ గోపి శెట్టి నరసింహా రావు , బాలాజీ గారు, నరేష్, యు చారి, పులిజాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడమైదానం కొరకు గ్రామ యువత , గ్రామ దేవత ఈదమ్మా కు వినతిపత్రం అందజేత



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మిడ్జిల్ టౌన్ అంగడి బజారు లో గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ ఈదమ్మా దేవాలయంలో తెలంగాణ జాక్ కన్వీనర్ మామిడి మాడ భాస్కర్ ఆద్వర్యంలో వంట వార్పు ప్రోగ్రామ్ నిర్వహించి రెయిన్బో వెంచర్లో గల పది శాతం భూమి గూర్చి భాస్కర్ మాట్లాడుతూ మొత్తం భూమి 38 ఎకరాలు దాదాపుగా నాలుగు ఏకరములు గ్రామ పంచాయతీకి చెందవలసిన భూమిని క్రీడ మైదానం కొరకు ఇవ్వవాలని గ్రామ యువత ,క్రీడాకారులు ,గ్రామ ప్రజలు ,ప్రత్యక్షంగాను , పరోక్షంగాను, మద్దతు తెలియజేస్తున్నారు. కొంతమంది నాయకులు అక్రమంగా వెంచర్ ని వ్యవసాయ భూమిగా మార్చి అమ్ముకోవడానికి ,కమిషన్ల కోసం, రియల్ దందా చేస్తున్నారు. ఊరి బాగు కోసం, ఊరి అభివృద్ధి కోసం ,క్రీడాభివృద్ధి కోసం, యువత దీక్ష చేస్తుంటే హైదరాబాద్లో భూమి కొన్న, అక్రమంగా పట్టా చేసుకున్న దొంగలకు సపోర్ట్ చేస్తున్నారు. మిడ్జిల్ నల్లచెరువు పరిధిలో వందల ఎకరాల భూమిని అక్కడ స్థానికంగా ఉండే రైతులను భయభ్రాంతులకు గురిచేసి రియల్ వ్యాపారం చేస్తున్నారు. మిడ్జిల్ గ్రామపంచాయతీ పరిధిలో గల పది వెంచర్లల్లో పది శాతం భూమిని గ్రామపంచాయతీకి అప్పగించాలని అట్టి పది శాతం భూమిలో పార్కులు, గ్రంథాలయాలు, ప్రార్థన మందిరాలు, గవర్నమెంట్ సంస్థలు నెలకొల్పడానికి, ఊరి బాగు కోసం పనిచేయాలని కొనియాడారు.గ్రామ దేవత సాక్షిగా ,గ్రామ ప్రజలను చల్లగా చూడాలని ,అభివృద్ధిలో పాలుపంచుకోవాలని పాలుపంచుకునే విధంగా చేయగలరని గ్రామ దేవత ఈదమ్మాకు గ్రామ యువత ,క్రీడాకారులు వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బరిగెల రవీంద్ర ,వరుణ్ రాజ్ ,రావూఫ్ ,సద్దాం ,శివ కుమార్ ,బాలకృష్ణ ,రామ కృష్ణ శాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ కు వ్యతిరేకంగా నిరసన



**అమరచింత, మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ కుర వ్యతిరేకంగా ఆదివారం అమరచింత మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. పాత బస్టాండ్ లోని ప్రధాన రహదారి లో రాస్తారోకో నిర్వహిస్తూ సిపిఎం పార్టీ నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు ఆర్ ఎం రమేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ ఇది ప్రజా వ్యతిరేక బడ్జెట్ యని విమర్శించారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాకు బడ్జెట్లో మొండి చెయ్యి చూపారని కేంద్ర ప్రభుత్వంపై ఆయన ధ్వజమెత్తారు. పార్లమెంట్ ఎన్నికలలో ఎంపీ డీకే అరుణ అనేక హామీలు ఇచ్చి మహబూబ్ నగర్ జిల్లాకు కొత్త రైల్వే లైన్లు తెప్పిస్తామని హామీ ఇచ్చి విస్మరించారని ఆయన అన్నారు. గద్వాల టు మాచర్ల రైల్వే లైన్, కృష్ణ టు వికారాబాద్ రైల్వే లైన్ కు బడ్జెట్లో నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. అంగన్వాడి సెంటర్లను మెరుగుపరుస్తామని బడ్జెట్లో అరకొర నిధులను మాత్రమే కేటాయించాలని రమేష్ పేర్కొన్నారు. కేంద్ర బడ్జెట్లో ప్రజలకు ఏమాత్రం ఉపయోగపడడం లేదని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు అజయ్, రవి, వెంకటేష్, రమేష్, శ్యాంసుందర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్ లో దళితులను మోసగించిన బీజేపీ ప్రభుత్వం



**పాలమూరు మేజర్ న్యూస్ :** బడ్జెట్ లో దళితులకు బీజేపీ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు విమర్శించారు. కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో దళితులకు అన్యాయం పై ఆదివారం మహబూబ్ నగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద కేవీపీఎస్ అద్వర్యంలో ప్ల కార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర బీజేపీ సర్కార్ బడ్జెట్లో అంకెలు పెంచి అభివృద్ధిని విస్మరించిందని చెప్పారు.దేశంలో 20 కోట్ల జనాభా కలిగిన దళితులకు జనాభా దామాషా ప్రకారం బడ్జెట్ కేటాయింపులు జరగలేదన్నారు. స్పెషల్ కాంపోనెంట్ ప్లాన్ కింద 1,68,478 కోట్లరూ.లు సంక్షేమ బడ్జెట్లో 13,611 కోట్ల రూ. లు కేటాయించగా అంబరిల్లా బడ్జెట్లో 9400 కోట్లు కేటాయించారని చెప్పారు. 2024 -25 బడ్జెట్లో 1,65,597.70 కోట్ల రూపాయల కేటాయించి, 2025 -26 బడ్జెట్లో కేవలం 3000 కోట్ల రూపాయలు మాత్రమే పెంచారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం గత పదేళ్లుగా దళితుల బడ్జెట్ ను దళితేతరులకు ఖర్చుపెట్టిందన్నారు. దళితులను మోసగిస్తున్న బడ్జెట్ లు కాగితాలలో అంకెలను మాత్రమే పెంచుతూ వారి ఆకాంక్షలను తుంచేసే విధానాలపై ఉద్యమించాలన్నారు. కేంద్ర బిజెపి సర్కార్ దళితులకు చేసిన అన్యాయాన్ని ప్రజల్లో వివరించాలని కోరారు.నిరసన కార్యక్రమములో కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మల్లెల మాణిక్యంరాజు, మీసాల కుర్మయ్య,రాష్ట్ర ఉపాధ్యక్షులు,డి రాధాకృష్ణ రాష్ట్ర కమిటీ సభ్యులు అంతటి కాశన్న,జి లక్ష్మీదేవి,జిల్లా నాయకులు టంకరి రాములు, వెంకట్రాములు, బాలరాజు, నాగరాజు,ఈశ్వర్ మొగులయ్య, మనోహర్, జంగయ్య పాల్గొన్నారు.

### శ్రీ దుర్గా వీల్ టెక్ ను ప్రారంభించిన డిసిఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి.



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** రాజాపూర్ మండలంలోని మల్లేపల్లి గ్రామపంచాయతీ సోమలతాండకు చెందిన పి వినోద్ జడ్చర్ల నుండి మహబూబ్ నగర్ వెళ్లే రహదారిలో హౌసింగ్ బోర్డ్ కాలనీ,నూతన శ్రీ దుర్గా విల్ టెక్,టిప్లాన్ కోటింగ్ మరియు ఫో%శీ% వాష్ ,నూతనంగా మరియు పాత కార్లకు అలైన్మెంట్, బ్యాలెన్స్ షాప్, కార్లకు సంబంధించిన అన్ని రకాల వస్తువులు స్పేర్ పార్ట్స్ దొరుకు వస్తువులకు ఈరోజు ఉమ్మడి జిల్లాల డిసిఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నర్సింలు,రాజాపూర్ మాజీ సర్పంచ్ బచ్చిరెడ్డి,కుచర్కల్ గ్రామం మాజీ సర్పంచ్ ఆనంద్ గౌడ్ మరియు మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### ఆడబిడ్డ పెండ్లికి ఆర్థిక సాయం అందించిన సభావత్ రాఘవేందర్ నాయక్.



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** సింగమ్మా గూడ తాండ గ్రామపంచాయతీ లో ధంజ్య నాయక్ తాండకు చెందిన కేతావత్ బాల్య కూతురు గంగోత్రి వివాహానికి 10,000 రూపాయల ఆర్థిక సహాయం అందించిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రాఘవేందర్ నాయక్.ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి మాతృమూర్తి శశికళ రెడ్డి,మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ నాయక్,గోపాల్ నాయక్ వార్డ్ మెంబర్,అసెంబ్లీ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు గణేష్ నాయక్, రాములు నాయక్, నార్య నాయక్,పీర్య నాయక్, నారాయణ నాయక్, రూప్సింగ్ నాయక్,నారాయణ నాయక్, శివకుమార్ నాయక్, రెడ్యా నాయక్, పెంట్యా నాయక్, సూర్య నాయక్, హర్య నాయక్, బాబ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్ కేటాయింపులో తెలంగాణకు మొండిచేయి

**● మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి**

కందుకూరు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 02):బడ్జెట్ కేటాయింపులో తెలంగాణ రాష్ట్రానికి మొండిచేయి చూపడం వివక్ష లో భాగమని మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి అన్నారు. కేంద్రం రిక్తహస్తంపై కాంగ్రెస్ ఆగ్రహం చేస్తూ నియోజకవర్గం ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే కిచెన్నగారి లక్ష్మ రెడ్డి ఆదేశాల మేరకు కందుకూరు, తుక్కుగూడ నుంచి ట్యాంకు బండ్ కు..అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన ధర్నాకు నియోజకవర్గం సీనియర్ నాయకులు బొక్క జంగారెడ్డి, పీసీసీ మెంబర్ సీనియర్ నాయకులు దేపా భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీగా బయలు దేరారు. ఈ సందర్బంగా బొక్క జంగారెడ్డి మాట్లాడుతూ... కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రంపై వివక్ష చూపుతుందని అన్నారు. ముఖ్య ప్రాజెక్టులకు రిక్తహస్తం అందించటంపై అభివృద్ధి ని అడ్డుకోవడమే అని అన్నారు. బడ్జెట్ పై రాష్ట్ర ప్రజలకు బీజేపీ నాయకులు సమాధానం చెప్పాలని ఆయన పేర్కొన్నారు. ఈ ధర్నా కార్యక్రమనీకి బయలుదేరిన నాయకులు స్టేట్ ఎస్సీ కమిటీ మెంబర్ నందిగామ నర్సింహా,



ధర్నాకు బయలు దేరినా జంగారెడ్డి నాయకులు

నియోజకవర్గం మైనరిటి అధ్యక్షులు షేక్ యూసఫ్ ఖద్రి, సీనియర్ నాయకులు డిల్లి శ్రీధర్ ముదిరాజ్, రాజు,కంబాల విష్ణు వర్ధన్ రెడ్డి, నాయక్,యాదయ్య,మన్నె రవి కుమార్,పందుల వెంకట్ గౌడ్, చేవంగి ప్రవీణ్,నడికూడా శివ, లాజర్, సుభాష్, వత్తుల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రపద్దులో వాటా దక్కకున్న అభివృద్ధి ఆగదు.. కె ఎల్ ఆర్

**● గ్రామాలకు వచ్చే బీజేపీ నేతలను నిలదీయండి..**

**● కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలపై మోడీ సర్కార్ వివక్ష**

బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 02):కేంద్ర బడ్జెట్లో కాంగ్రెస్ పాలిత తెలంగాణ రాష్ట్రాన్ని చిన్నచూపు చూసినా... అభివృద్ధి, సంక్షేమం ఆగదని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.ఫ్యూచర్ సిటీలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న స్కిల్ యూనివర్శిటీ సహా పాలమూరు,రంగారెడ్డి, మెట్రో కారిడార్ ఆర్ ఆర్ ఆర్ నిర్మాణాల కోసం కేంద్రానికి ప్రతిపాదనలు పంపినా పట్టించుకోలేదని కె ఎల్ ఆర్ విమర్శించారు. కేంద్రపద్దులో రాష్ట్రానికి కనీస వాటా దక్కకపోవటంపై బీజేపీ నాయకులు,



కేంద్రమంత్రులు ఇప్పటికైనా స్పందించాలని ఆయన కోరారు. బీజేపీ చూపుతున్న వివక్షతను రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ ప్రజలు అర్థం చేసుకోవాలని కేఎల్ఆర్ కోరారు. ఏ మొఖం పెట్టుకుని వచ్చే పంచాయతీ ఎన్నికల్లో ఓట్లు అడుగుతారని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ప్రశ్నించారు. సవతి తల్లి ప్రేమను చూపకుండా అన్ని రాష్ట్రాలను సమానంగా చూడాలని కాంగ్రెస్ నేత లక్ష్మారెడ్డి కోరారు. మహేశ్వరం నియోజకవర్గం మహానగరంగా తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ అన్ని విధాల కృషి చేస్తుందని కేఎల్ఆర్ అన్నారు.

# గ్రామీణ క్రీడాకారులకు కాంగ్రెస్ ప్రభుత్వ ప్రోత్సాహం

**● షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

నందిగామ, మేజర్న్యూస్ (ఫిబ్రవరి 02): గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ తెలంగాణలో క్రీడాభివృద్ధికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తున్నట్లు షాద్‌నగర్ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వరంగసంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. క్రీడాకారులంతా తమలోని ప్రతిభను చాటి జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో రాణించాలని ఆయన ఆకాంక్షించారు. నందిగామ మండల కేంద్రంలో మాజీ ఎంపిటిసి కొమ్ము కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్‌పిఎల్ -8 క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ఆదివారం ఎమ్మెల్యే వీర్లపల్లి, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, మాజీ ఎంపిపి శివశంకర్‌గౌడ్, పలువురు నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి హాజరై విజేతలైన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువతపైనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని ,యువకులు, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో ప్రతిభ సాధించాలన్నారు. టోయువతను ప్రోత్సహిస్తూ టోర్నమెంట్ ఏర్పాటుచేసిన మాజీ ఎంపీటీసీ కొమ్ము కృష్ణను ఎమ్మెల్యే వీర్లపల్లి, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లిలు



విజేత జట్టుతో ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే నాయకులు

అభినందించారు. అనంతరం విజేత జట్లకు వారు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు చంద్రపాల్ రెడ్డి, నర్సింహులు, చించేటి కృష్ణ గౌడ్, బొమ్మగల నర్సింలు, బి జంగయ్య గౌడ్ ,విక్టరీ కృష్ణ, పి రఘు, ముబారక్, బాలరాజు గౌడ్, రాయికల్ శీను, త దకల జంగయ్య, బాలరాజ్ చిలకమర్రి నర్సింలు, యాదవ్, అంజి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశగతినే మార్చే విధంగా ఉంది

**బిజెపి కూకచర్ల మండల అధ్యక్షుడు వెంకటేష్ ముదిరాజ్**

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 02):** కేంద్ర ప్రభుత్వం శనివారం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశగతిని మార్చే విధంగా ఉందని, పేద, మధ్య తరగతి ప్రజలు, యువత, రైతుల సంక్షేమానికి ఎంతో ఉపయోగకరంగా ఉందని బిజెపి కుల్కచర్ల మండల బిజెపి అధ్యక్షుడు గుడాల వెంకటేష్ ముదిరాజ్ చెప్పారు. ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలాసీతారామన్ శనివారం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని రంగాల ప్రజలకు ఆమో దయోగ్యకరంగా ఉందన్నారు. ఇది సంస్కరణల బడ్జెట్ అని 2027 నాటికి భారత్ను మూడో ఆర్థిక వ్యవ స్థగా అవతరించే ఆ దిశగానే బడ్జెట్ను రూపొందించడం గోప్ప విషయమన్నా రు. ఉద్యోగులకు 12 లక్షల రూపాయ ల వరకు పన్ను మినహాయింపు ఇవ్వ డం విప్లవాత్మకమైన చర్యగా ఉందని, తద్వారా ఒక్కొక్క ఉద్యోగికి సగటున 85 వేల రూపాయలు ఆదాయం అవుతుందని, బిజెపి ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజల పక్షపాతి అన డానికి ఈ బడ్జెట్ నిదర్శనమని ఆయ న స్పష్టం చేశారు. ఈ బడ్జెట్లో 7.7 కోట్లమంది రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డుల పేరిట రుణాలు ఇవ్వడమే ల క్ష్యంగా కేంద్రం పెట్టుకోవడం చారిత్రా త్మకమని పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని 50 లక్షల మంది రైతులకు బ్యాంకుల ద్వారా క్రెడిట్ (రుణం) లభించే అవకాశం ఉందన్నారు.



# దివ్యాంగులకు స్వయం ఉపాధి కోసం దరఖాస్తుల ఆహ్వానం

**మేడ్చల్ జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారిణి స్వర్ణ లత**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 02)ః మేడ్చల్ జిల్లాలోని దివ్యాంగుల కోసం 2025 ఆర్థిక సంవత్సరంలో ఆర్థిక పునరావాస పథకం కింద స్వయం ఉపాధి అవకాశాలను కల్పించేందుకు ప్రభుత్వం నాన్ బ్యాంక్ లింకేజీ యూనిట్ల దరఖాస్తులను స్వీకరిస్తోంది.జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత ఈ విషయాన్ని వెల్లడిస్తూ, ఆసక్తి గల దివ్యాంగులు ఫిబ్రవరి 12 లోగా దరఖాస్తు చేసుకోవాల్సిందిగా సూచించారు. దరఖాస్తు ప్రక్రియ: ఆన్లైన్ దరఖాస్తు లింక్: https://tgobmms.cgg.gov.in దరఖాస్తు చివరి తేది: ఫిబ్రవరి 12స్వయం ఉపాధి కోసం ఆసక్తి ఉన్న దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు.



## జామియా రియాజుల్ ఇస్లాం మదర్సాలో హిఫ్జ్-ఎ-ఖురాన్ సభ...



**మదర్సాలో హిఫ్జ్-ఎ-ఖురాన్‌ను పూర్తి చేసిన విధ్యార్థులకు సర్టిఫికెట్లను ప్రదానం చేసిన మాజీ మేయర్ అమర్ సింగ్.**

మేడిపల్లి ,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 02):పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జామియా రియాజుల్ ఇస్లాం మదర్సాలో హిఫ్జ్-ఎ-ఖురాన్ సభను ఆదివారం ఘనంగా నిర్వహించి సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ వేడుకలకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్. మాజీ మేయర్ అమర్ సింగ్. మాజీ డిప్యూటి మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్‌లు ముఖ్యఅతిదిగా హాజరైనారు. అనంతరం మదర్సా విద్యార్థులు హిఫ్జ్-ఎ-ఖురాన్ ను పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా అమర్ సింగ్ మాట్లాడుతూ.. విద్యార్థుల కృషిని ప్రశంసిస్తూ, మతపరమైన విద్యాప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అనంత రెడ్డి. నాయకులు ఇర్ఫాన్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి...

**జిల్లా ఇంటర్ నోడల్ అధికారి ఎన్.శంకర్**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 02): నేటి నుండి జరిగే ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఇంటర్ నోడల్ అధికారి ఎన్. శంకర్ అన్నారు. ప్రాక్టికల్ పరీక్ష ప్రారంభమైన 15 నిముషాల తర్వాత విద్యార్థులను అనుమతించబోమని అన్నారు.ప్రాక్టికల్ పరీక్ష కేంద్రాలలో కంప్యూటర్, ఇంటర్నెట్, ప్రింటర్ వంటి సౌకర్యాలతో పాటు ప్రతి సైన్స్ ల్యాబ్‌లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. తెలంగాణ ఇంటర్ బోర్డు అధికారులు సీసీ కెమెరాల ద్వారా ప్రాక్టికల్ పరీక్షలను పర్యవేక్షిస్తారని అన్నారు.పరీక్ష నిర్వహణలో పాల్గొనే సిబ్బంది గుర్తింపు కార్డులు తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు.తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు నిబంధనల ప్రకారమే పరీక్షలు నిర్వహించాలన్నారు. ఇంటర్ జనరల్ ద్వితీయ సంవత్సరం లో 3782,ఒకేషనల్ ప్రథమ సంవత్సరంలో 797 మంది, ఒకేషనల్ ద్వితీయ సంవత్సరంలో 1336 మంది విద్యార్థులు ప్రాక్టికల్ పరీక్షలకు హాజరవుతున్నారని అన్నారు.జనరల్ ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణ కోసం 38, ఒకేషనల్ పరీక్షల కోసం 10 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. విద్యార్థులకు ఉదయం 9 గంటల నుండి 12 వరకు, మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు ప్రతి రోజు 2 విడతలలో, బ్యాచ్‌ల వారీగా పరీక్షలు నిర్వహిస్తామని అన్నారు. విద్యార్థులు ఒక గంట ముందుగా పరీక్ష కేంద్రానికి చేరుకోవాలన్నారు. ప్రాక్టికల్ పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్స్, ప్రాక్టికల్ టైమ్ టేబుల్ వారు చదువుతున్న కళాశాల ప్రిన్సిపాళ్ళ దగ్గర నుండి తీసుకోవచ్చునని తెలిపారు.ప్రాక్టికల్ పరీక్షల సమయంలో విద్యార్థులు పరీక్ష సమయానికి కనీసం ఒక గంట ముందు చేరు కునేలా విద్యార్థులకు వారి తల్లి దండ్రులు సహకరించాలని అన్నారు.పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ తగిన ఏర్పాట్లు చేస్తుందని అన్నారు.

## అభినందన సభ...మాజీ చైర్మన్ చంద్రా రెడ్డికి నేతాజీ నగర్ కాలనీవాసుల ఘన సత్కారం



**కీసర,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 02):** నాగారం మున్సిపల్ నేతాజీ నగర్ కాలనీ వాసులు మాజీ చైర్మన్ చంద్రా రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, 16వ వార్డు మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్, బిజ్జ శ్రీనివాస్ గౌడ్ లకు ఆత్మీయ అభినందన సభ నిర్వహించారు. ఆదివారం జరిగిన పదవి విరమణ ఆత్మీయ అభినందన సభలో వారిని కాలనీ వాసులు ప్రత్యేకంగా సన్మానించుకున్నారు. 5 ఏండ్ల పరిపాలనలో చైర్మన్‌గా కౌకుట్ల చంద్రా రెడ్డి కాలనీ అభివృద్ధికి ఎంతో కృషిచేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో నేతాజీ నగర్ కాలనీ ప్రెసిడెంట్ శ్రీధర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, నర్సిరెడ్డి, జనరల్ సెక్రెటరీ చంద్రశేఖర్, సలహాదారులు కేశవరెడ్డి, ఓదెలు మరియు ఇతర అసోసియేషన్ సభ్యులు కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నూతన మున్సిపల్ కమిషనర్ కు సన్మానం, సమస్యలతో వినతి..!!
## -కాకర్ల నారాయణమ్మ మాజీ కౌన్సలర్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** పట్టణంలోని మూడో వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని శనివారం మూడవ వార్డ్ మాజీ కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ శనివారం మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్ లు ను కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడవ వార్డులోని శ్రీనగర్ కాలనీలో గత కొంతకాలంగా కొత్త ఇళ్ళను నిర్మించుకున్న వారికి ఇంతవరకు నీటి సౌకర్యం కల్పించలేదని ఆయన దృష్టికి తీసుకువచ్చారు అదేవిధంగా వార్డులో ఆరు బోర్లు మరమ్మతులు చేయించాలని గతంలో అధికారులకు విన్నవించిన ఎవరు పట్టించుకోలేదని ఆమె అన్నారు అంతేకాకుండా వార్డులో మిషన్ భగీరథ పైప్లైన్ గురించి అధికారులకు రాజకీయ నాయకులకు విన్నవించిన నేటి వరకు సమస్య పరిష్కారం కాలేదని అన్నారు వేసవికాలం సమీపిస్తున్న సమయంలో వార్డులోని మంచినీటి సౌకర్యాన్ని కల్పించాలని విజ్ఞప్తి చేశారు అదేవిధంగా వార్డులో కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి వీధిలైట్లను ఏర్పాటు చేయాలని ఆమె కోరారు అనంతరం మున్సిపల్ కమిషనర్ను శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

## వైభవంగా సామూహిక అక్షరాభ్యాసం





**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** పట్టణంలోని సంత్ మత మూల మహా సంస్థానం శక్తిపీఠం ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది శారదాంబ కళ్యాణ మండపంలో ఆదివారం రోజు వసంత పంచమిని పురస్కరించుకొని సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు దంపతులు గణపతి మరియు సరస్వతి మాత సంకల్పం చేసుకొని పూజలు నిర్వహించారు సరస్వతి అమ్మవారికి ఒడి నింపారు. అనంతరం శాంతనంద్ స్వామి చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు బాల్యం నుంచి చిన్నారులకు చదువుతోపాటు సంస్కారాన్ని అందించాలని అప్పుడే హిందుత్వం నిలబడుతుందని కార్యక్రమంలో వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో భక్తులు చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వివిధ శుభకార్యలలో పాల్గొన్నా మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి





**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నారాయణపేట తొలి శాసన సభ్యులు ఎస్ రాజేందర్ రెడ్డి ఆదివారం రోజు జిల్లా లో జరిగిన వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. నియోజకవర్గం కొయిల్ కొండ మండలం వీరంపల్లి గ్రామములో మాలేకాడి పెద్దన్నగౌడ్ కుమారుని వివాహములో పాల్గొని వధువరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసి తదుపరి దామరగిద్ద మండలం బాపన్ పల్లి గ్రామములోని శివాలయం విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవ పూజా కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ.యస్.రాజేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు, యువ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్ సి సబ్ ప్లాన్ లో మండలానికి 93 లక్షల రూపాయల పనులు మంజూరు చేసిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి
### - కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వాడల పార్వతాలు,నాయకులు



**రేవల్లి మేజర్ న్యూస్ :** ఎస్ సి సబ్ ప్లాన్ లో మండలానికి 93 లక్షల రూపాయల పనులు మంజూరు కావడంతో ఆదివారం రేవల్లి మండల కేంద్రం రైతు వేదికలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వాడల పర్వతాలు ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పర్వతాలు మాట్లాడుతు మండల కేంద్రంతో పాటు మండలంలో ఉన్న మరో 7 గ్రామాలలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు మంజూరు అయ్యాయని. అందులో మండల కేంద్రం రేవల్లి గ్రామానికి 15 లక్షలు సీసీ రోడ్లకు, 10 లక్షలు డ్రైనేజీ కాలువలకు, నాగపూర్ గ్రామంలో 8 లక్షలు సీసీ రోడ్లకు, చెన్నారం గ్రామంలో 10 లక్షలు సీసీ రోడ్లకు 8 లక్షలు డ్రైనేజీ కాలువ పనులకు, చిర్కపల్లి గ్రామంలో 8 లక్షలు డ్రైనేజీ కాలువ పనులకు, గొల్లపల్లి గ్రామంలో 6 లక్షలు సిసి రోడ్డు కు 2 లక్షలు డ్రైనేజీ పనులకు, కేశంపేట్ గ్రామంలో 8 లక్షలు సీసీ రోడ్లకు, తలుపునూరు డ్రైనేజీ కాలువ లకు 10లక్షలు, శానాయిపల్లి సిసి రోడ్లకు 4 లక్షలు డ్రైనేజీ పనులకు 4 లక్షలు మొత్తం 93 లక్షలు మంజూరు అయినవి తెలిపారు.ఎస్ సి సబ్ ప్లాన్ లో పనులు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే మేఘ రెడ్డి, ఎంపీ మల్లు రవి,ఉమ్మడి మండలాల ఇంచార్జ్ సత్యశిల రెడ్డి కి మండల ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు వాడల పర్వతాలు తెలిపారు.మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జమ్మి మల్లేష్ మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ పదేళ్ల పరిపాలనలో ఎస్ సి సబ్ ప్లాన్ ద్వారా మండలానికి 1 రూపాయ నిధులు కూడా రాలేదని, ఎస్సీ వాడలను అభివృద్ధి చేయలేదని అన్నారు. ఇపుడు సియం రేవంత్ రెడ్డి, ఎంపీ మల్లు రవి, వనపర్తి ఎమ్మెల్యే మేఘరెడ్డి ప్రజాపాలనలో మండలంలో అన్ని ఎస్సీ వాడలను అభివృద్ధి చేస్తామన్నారు.ఈ కార్యక్రమం లో పర్వతాలు తో పాటు బాదేపల్లి సురేష్ గౌడ్, సోషల్ మీడియా కోడిగంటి రాంచందర్, మాజీ కో ఆప్షన్ సుల్తాన్ అలీ, చిర్కపల్లి గ్రామ అధ్యక్షులు పరశురాములు, గొల్లపల్లి గ్రామ అధ్యక్షులు భాస్కరరావు, కొంకలపల్లి గ్రామ అధ్యక్షులు బాలనాగయ్య, పగడాల రవి, కూర చందు,ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిసి రోడ్లకు నిధులు మంజూరు - కాంగ్రెస్ నాయకులు



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలంలోని ఎస్సీ ఎస్టీ కాలనీలకు సిసి రోడ్లు బిటి రోడ్డు నిధులు మంజూరైనట్లు మండల కాంగ్రెస్ నాయకులు ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య షీలా రెడ్డి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొంకి వెంకటేష్ టౌన్ అధ్యక్షుడు శివన్న సుధాకర్ రావు శేఖర్ లోకా రెడ్డి పర్వతాలు లు తెలిపారు ఆదివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ మండల పరిధిలోని లక్ష్మీదేవి పల్లి తాండ నుండి కర్ణమయ్యకుంట తండా వరకు దాదాపు రెండు కిలోమీటర్లు ఒక కోటి 20 లక్షల రూపాయలు మంజూరు అయినట్లు తెలిపారు అంతేకాక మండలంలోని ఎస్సీ ఎస్టీ కాలనీకు సిసి రోడ్లకు నిధులు మంజూరు అయ్యాయని గోపాలపేట ఎస్సీ ఎస్టి కాలనీల కు సిసి రోడ్లు నిర్మాణం చేపట్టేందుకు 25 లక్షలు బుద్ధారం గ్రామానికి 12 లక్షలు పోలికే బహాడ్ గ్రామానికి 15 లక్షలు ఏదుల 10 లక్షలు చెన్నూరు గ్రామానికి ఐదు లక్షలు జయన్న తిరుమలాపురం గ్రామానికి ఐదు లక్షలు చాకలి పల్లి గ్రామానికి ఐదు లక్షలు తాడపత్రి గ్రామానికి ఐదు లక్షలు అనంతపూర్ గ్రామానికి ఐదు లక్షలు మంజూరైనట్లు తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం పార్టీలకతీతంగా పారదర్శకంగా అభివృద్ధి పనులు చేపడుతుందని అర్హులైన ప్రతి ఒక్కరికి 6 గ్యారంటీలు పథకాలు లబ్ధి చేకూరుతాయని వివరించారు ఈ కార్యక్రమంలో పెంటారావు విష్ణు శాంతయ్య ఆర్టి ఐ చైర్మన్ కొంకి రమేష్ మేస్త్రి బాలయ్య తదితరులున్నారు.

## అచ్చుతాపురం గ్రామ అభివృద్ధి నా ధ్యేయం: బక్క గాంధీ బిజెపి నాయకులు



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** వనపర్తి మండలంలోని అచ్చుతాపురం గ్రామంలో బిజెపి యువ నాయకులు బక్క గాంధీ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ మంచి పేరు తెచ్చుకున్నారు. భారతీయ జనతా పార్టీలో గ్రామీణ స్థాయి కార్యకర్త నుండి అంచలంచలుగా ఎదిగి భారతీయ జనతా పార్టీ తరుపున గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ముందు వరుసలో ఉండి సీనియర్ నాయకుల సలహాలను పాటిస్తూ ముందుకు సాగుతున్నారు. గ్రామంలో భారతీయ జనత పార్టీ బలోపేతనికి దీక్ష పట్టుదలతో కృషి చేస్తున్నాడు.గ్రామంలో ఎవరైనా పేదలు మరణిస్తే వారి కుటుంబానికి ఆర్థిక సహాయం చేస్తూ పేద కుటుంబాలకు చేయూతనిస్తున్నారు. రేచీకటితో కళ్ళు కనపడక బాధపడుతున్న ఉప్పరి సత్యం గారికి బక్క గాంధీ తన సొంత డబ్బులతో ఇంటిని నిర్మిస్తున్నారు.ఎల్లప్పుడూ గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉంటున్నాడు.తీసుకోవడమే తెలిసిన ఆ గ్రామ రాజకీయాలలో తాను ఆర్థికంగా సహాయం చేయడం , అండగా నిలబడడం ద్వారా సరికొత్త రాజకీయ వొరవడికి శ్రీకారం చుట్టాడు. గత కొంత కాలంగా ఎన్నో సేవ కార్యక్రమాలు చేస్తూ వనపర్తి జిల్లా స్థాయిలో మంచి పేరు గుర్తింపు సంపాదించుకున్నాడు.ఈ సందర్భంగా బక్క గాంధీ బిజెపి యువ నాయకులు మాట్లాడుతూ అచ్చుతాపురం గ్రామం అభివృద్ధి కొరకు నిస్వార్థంగా సేవ చేస్తానని అన్నారు. గ్రామ యువత ధైర్యంగా రాజకీయాలలో ముందుకు రావాలని కోరారు. మేధావుల మౌనం దేశానికే కాదు గ్రామానికి కూడా నష్టం చేసింది చేస్తుందన్నారు అన్ని తెలిసిన వాడు మౌనంగా ఉంటే ఏమి తెలియని వాడు మనల్ని ఎలుతారన్నాడు.పాత తరం రాజకీయాలు పోయి ఈ తరం యువత రాజకీయం చేయాలన్నారు. బిజెపి పార్టీలో కొనసాగుతూ బిజెపి పార్టీ తరఫున గ్రామ సర్పంచ్ పదవికి పోటీ చేయాలని నిశ్చయించుకున్నట్లు తెలిపారు. గ్రామంలో నిజమైన పేదలకు లబ్ధి చేకూరేలా కృషి చేస్తానని బక్క గాంధీ తెలిపారు.ఇలాంటి గాంధీ ల అవసరం భరతదేశానికి ఎంతో ఉంది. ఈ గాంధీని చూసైనా మరేందరో గాంధీలు తయారవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటుంది ఈ మీ వార్త దిన పత్రిక.తన పేరుకు తగ్గ పనులు చేస్తూ ఒక వ్యక్తిగా శక్తిగా బలంగా ముందుకు కదులుతున్నాడు ఈ తరం గాంధీ బక్క గాంధీ.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కూతురు వివాహానికి హాజరైన ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి..



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ ఓబిసి వనపర్తి పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ కూతురు వివాహానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హాజరయ్యారు ఆదివారం హైదరాబాదులో సన్ సిటీ కేకే గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఓబిసి వనపర్తి పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ కూతురి ఘనంగా జరిగింది ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి హాజరై నూతన వధూవరులను నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో సంతోషంగా ఉండాలని అక్షింతలు వేసి ఆశీర్వదించడం జరిగింది పెళ్లి వేడుకకు కాంగ్రెస్ పార్టీ నాయకులు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ గారు వనపర్తి, మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి ,సింగిల్ విండో డైరెక్టర్ సాయి చరణ్ రెడ్డి, మణిగిల్ల మాజీ సర్పంచ్ తిరుపతి రెడ్డి ,చీర్ల శేఖర్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు గంధం కృష్ణ బాబు, టీపీసీసీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ ,వెంటూరు శ్రీనివాస్ రెడ్డి, ఎస్ కే ఆరిఫ్, ఇర్ఫాన్, వసీం జాహంగిర్ అజారుద్దీన్ ,ఫజల్ ,అస్లాం, గుణగంటి తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.

## భీమా చెక్కును అందజేసిన మాజీ శాసనసభ్యులు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** దామరగిద్ద మండల పరిధిలోని విఠలాపూర్ గ్రామానికి చెందిన గుట్టలి గోపాల్ ప్రమాదవశాత్తు చనిపోయిన భారాస కార్యకర్తకు పార్టీ తరపున మంజూరైన రెండు లక్షల చెక్కును వారి కుటుంబ సభ్యులకు మాజీ శాసనసభ్యులు, నారాయణ పేట జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీ. యస్. రాజేందర్ రెడ్డి అంద జేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం పని చేసే కార్యకర్తలకు తమ పార్టీ ఎల్లప్పుడు అండ దండలు ఉంటాయని ప్రమాదవ శాత్తు చనిపోయిన వారి ఆత్మాకు శాంతి చేకూరాలని కోరుకుంటు వారి కుటుంబ సభ్యులకు ఒక పెద్ద అన్నా లాగా ఉంటానని ధైర్యాన్నిచ్చారు.ఈకార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు, యువ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మేఘన్న అభయస్తం ద్వారా మృతురాలు కుటుంబానికి రూ : 5 వేల ఆర్థిక సాయం...
## కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతి వ్యక్తం చేసిన వనపర్తి పట్టణ కాంగ్రెస్ నాయకులు...



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రంలో 2 వ వార్డులో మరణించిన కే విజయలక్ష్మి భాయ్ కుటుంబానికి 5,000 రూపాయల ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి... వనపర్తి పట్టణంలో 2 వ వార్డు చెందిన కే విజయలక్ష్మి భాయ్ ఆదివారం మరణించడం జరిగింది స్థానిక నాయకులు రంజిత్ కుమార్ వనపర్తి ఎంఎల్ఏ తూడి మేఘారెడ్డి కి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగింది కమ్మరి రాజు శ్రీనివాస చారి అంజి మధు రవి ప్రవీణ్ అందరు కలిసి మరణించిన విజయలక్ష్మి భాయ్ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని 7వ వార్డు పురాణ మజీద్ కాలనీ కి చెందిన షేక్ ఫరీద్ అనారోగ్యంతో మృతి చెందారు. బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్ ద్వారా విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ తక్షణసాయంగా ఫరీద్ కుటుంబానికి మూడు వేల రూపాయల నగదును తన అనుచరుల ద్వారా అందజేశారు, మృతుని కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు, ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ మున్సిపల్ ఛైర్మన్ రాచోటి శ్రీశైలం, బిఆర్ఎస్ పార్టీ కల్వకుర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి కనుక సత్యనారాయణ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు భగత్ సింగ్, బిఆర్ఎస్ పార్టీ 7వ వార్డు అధ్యక్షుడు మూర్తి, మాజీ ఉప సర్పంచ్ శ్రీను నాయక్, తెలంగాణ జాగృతి ఉపాధ్యక్షుడు షకీల్, హనుమంతు నాయక్, సాదిక్, జాహెద్ షేక్, బాబా తదితరులు ఉన్నారు.

## మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని హనుమాన్ నగర్ కు చెందిన షేక్ ఫరీద్ అనే వ్యక్తి అనారోగ్యంతో మృతిచెందారు. ఆదివారం విషయం తెలుసుకున్న మిత్ర ఫౌండేషన్ సభ్యులు బాధిత నివాసానికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు, అనంతరం కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు, ఈ సందర్భంగా ఆ సంఘ నాయకులు కుడుముల చంద్రకాంత్ రెడ్డి మాట్లాడుతూ కల్వకుర్తి పట్టణంలోని నిరుపేదాలకు ఏ ఆపద వచ్చిన మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదుకుంటున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో మిత్ర ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## పూసల్ పాడు టాలెంట్ టెస్ట్ కు విశేష స్పందన



**మక్తల్ మేజర్ న్యూస్ :** పదవ తరగతి విద్యార్థులలో ప్రతిభను వెలికితీయడానికి ప్రతి సంవత్సరం పూసల్ పాడ్ గ్రామానికి చెందిన షేర్ ఎల్లారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు షేర్ కృష్ణరెడ్డి ప్రతి సంవత్సరం పూసలపాడు టాలెంట్ టెస్ట్ ను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఈ సంవత్సరం మక్తల్ మండలంలోని వివిధ గ్రామాల నుండి 600 మంది విద్యార్థులు పట్టణ కేంద్రంలో నిర్వహించిన వివిధ పరీక్షా కేంద్రాలలో హాజరు కావడం జరిగింది. పరీక్ష నిర్వహణకు ముఖ్య అతిథిగా రిటైర్డ్ గెజిటెడ్ హెడ్మాస్టర్ భాస్కర్ హాజరై మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం 10వ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహిండం వల్ల విద్యార్థుల్లో ప్రతిభాపాటవాలు బయట పడుతాయని, ఈ పరీక్షలు వారికి భవిష్యత్తులో పోటీ పరీక్షలు రాయడానికి ఉపయోగపడతాయని పేర్కొన్నారు. పరీక్ష నిర్వహణకు తపస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు రవీందర్, రాకేష్ కుమార్ సమన్వయకర్త వెంకట్ రాములు ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి ప్రవర్ధన్ ,నరేష్ కుమార్ ,అనిల్ రెడ్డి, రాజాంజనేయులు, ధన్ సింగ్, శివరాజు, వెంకట్ రెడ్డి, కేశవులు వంశి, వినయ్, రవి, రమేష్, వనజ, పుష్పలత, సుభాషిణి, విజయశ్రీ, నరసప్ప, ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

## వర్గీకరణతోనే మాదిగ ఉపకులాలకు న్యాయం

**- ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బంగారయ్య**

**- లక్ష డప్పులు వెయ్యి గొంతుకల ప్రచార సామాగ్రి విడుదల**





**లింగాల,మేజర్ న్యూస్:** ఎస్సీ వర్గీకరణతోనే మాదిగ ఉప కులాలకు న్యాయం జరుగుతుందని, ఫిబ్రవరి 7న ప్రతి గ్రామం నుంచి మాదిగలు డప్పులతో హైదరాబాద్ కు తరలిరావాలని డప్పు కళాకారుల మండల గౌరవ అధ్యక్షులు, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బంగారయ్య పిలుపునిచ్చారు. రాష్ట్రంలో తక్షణమే ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఈనెల 7న హైదరాబాద్ లో నిర్వహించ తలపెట్టిన లక్ష డప్పులు వెయ్యి గొంతుకలు కార్యక్రమ ప్రచార సామాగ్రి అయిన వాల్ పోస్టర్లు కరపత్రములను ఎమ్మార్పీఎస్ నాయకులు లింగాలలో ఆదివారం విడుదల చేశారు. లక్ష డప్పు లు వెయ్యి గొంతుకలు సన్నాహక కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ప్రచార రథం లింగాలలో రాగా ధూంధాం కళాకారుల ఆటపాటలు, డప్పు కళాకారులు వివిధ రకాల దరువులతో డప్పులు వాయించి అలరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజర్వేషన్ వర్గీకరణతోనే 58 మాదిగల ఉపకులాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఎస్సీ వర్గీకరణతోనే రిజర్వేషన్ ఫలాలు సమానంగా అందుతాయని పిలుపునిస్తూ మందకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ స్థాపించి గత 30 ఏళ్లుగా అనేక ఉద్యమాల చేస్తున్నారని గుర్తు చేశారు. ఏబిసిడి వర్గీకరణ సాధించేవరకు పోరాటం కొనసాగిస్తామని అన్నారు. మాదిగ ఉప కులాలను సైతం కదిలించే విధంగా ఎమ్మార్పీఎస్,అనుబంధ సంఘాల నాయకులు చొరవ తీసుకోవాలని సూచించారు. లక్ష డప్పులు వేయి గొంతుకల కార్యక్రమానికి ప్రతి ఒక భుజానికి ఒక డప్పును సంకను వేసుకొని సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో డప్పు కళాకారుల జిల్లా ఉపాధ్యక్షులు భీముడుబీ మండల అధ్యక్షులు సతీష్, ఎంఆర్పిఎస్ జిల్లా కార్యదర్శ రామస్వామి ,మండల ఉపాధ్యక్షులు బాబు, రేణు బాబు సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## శివాలయానికి విరాళాలు అందజేసిన ముదిరాజ్ సంఘం నాయకులు



**దామరగిద్ధ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బాపన్ పల్లి గ్రామంలో శివాలయం విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మరియు మండల కమిటీ నాయకులు ముదిరాజ్ సోదరులు పాల్గొనడం జరిగినది. ముదిరాజ్ సంఘం తరపున శివాలయమునకు 11వేల రూపాయలు విరాళం ఇవ్వడం జరిగింది.అదేవిధంగా దామరగిద్ద గ్రామానికి చెందిన ప్రముఖ కాంట్రాక్టర్ వి వెంకటేష్ ముదిరాజ్ ఓం సాయి ఎలక్ట్రికల్ ముంబాయి శివాలయమునకు ఒక లక్ష రూపాయలు విరాళం ఇవ్వడం జరిగినది.

## కోనేరును శుభ్రపరచిన ఆర్ఎస్ఎస్ సంఘ్ కార్యకర్తలు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఏ క్లాస్ పుర్ గ్రామం లో తిమ్మప్ప స్వామి జాతర ఉత్సవాలను పురస్కరించుకొని గ్రామంలోని యువకులు, రాష్ట్రీయ స్వయంసేవక సంఘ కార్యకర్తలు దాదాపు 60 మంది స్వయం సేవకులు ఆదివారం రోజు ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు ఎంతో భక్తిశ్రద్ధలతో స్వామివారి కోనేరును శుభ్రపరచడం మరియు ఆలయ పరిసరాలను శుభ్రపరచడం అనేక సేవా కార్యక్రమం లో శ్రమదానం చేసి వారి భక్తిని చాటుకున్నారు. భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో తలనీలాలు సమర్పించి భక్తులకు కోనేటి నీటిలో స్నానం చేయుటకు ఇట్టి స్వయం సేవకులు వాటిలో ఉన్నటువంటి బురదను,వ్యర్థ పదార్థాలను కంప చెట్లను, పెద్ద మొక్కలను తొలగించి శుభ్రపరచడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామ భారతి వికాస సేవ సమితి అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, చంద్రశేఖర్ గౌడ్, పిల్లి వెంకటేష్, దేశాయి హరికృష్ణ, బనదేశ్వర్, గ్రామ మాజీ ఎంపీటీసీ సభ్యులు బండ గుండ చిన్నారాంరెడ్డి, ఆర్ఎస్ఎస్ శాఖ కార్యవాహ, ముఖ్య శిక్షక్ స్వయం షాపులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## ప్రయాగ రాజ్ మహా కుంభమేళ లో పుణ్యస్నానాలు చేసిన నాయకులు



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ :** ప్రయాగ రాజ్ మహా కుంభమేళ సందర్భంగా త్రివేణీ సంగమం లో దర్మాజగరణ సమితి జిల్లా నాయకులు దొరోల్ల కృష్ణయ్య,జల సాధన సమితి జిల్లా కో కన్వీనర్ హెచ్.నర్సింహా,నాయకులు నాగిరెడ్డి, రాఘవేంద్ర,రఘు తదితరులు పుణ్యస్నానాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వసంత పంచమి రోజు త్రివేణీ సంగమ లో పుణ్యస్నానం చేయడం వలన చాలా సంతోషం కలిగింది అని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంగమ్మ తల్లికి నారాయణ పేట జిల్లా ,తెలంగాణ మరియు దేశ ప్రజలకు సుఖసంతోషాలు,ఆయురారోగ్యాలు,సకల సంపదలు ఇవ్వాలని ప్రార్థించామని తెలిపారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,పేట జిల్లా ఎమ్మెల్యేలు డాక్టర్ శ్రీ వాకిటి శ్రీహరి సార్ గారికి,డాక్టర్ శ్రీమతి పర్ణిక రెడ్డి మేడం గారికి నారాయణ పేట - కొడంగల్ ఎత్తిపోతల పథకం చేపట్టుటకు ఎలాంటి ఆటంకాలు కలుగకుండా సంవత్సరం లోపు పూర్తి చేసి నారాయణ పేట జిల్లా రైతుల పొలాలకు సాగునీరు అందించేందుకు శక్తి ఇవ్వాలని వెదుకున్నామని తెలిపారు.

# మద్యపాన నిషేదిత గ్రామం రుద్రారం

● మాజీ సర్పంచ్ వెంకటయ్యను సన్మానించిన కొప్పుల రాజశేఖర్ రెడ్డి



మాజీ సర్పంచ్‌ను సన్మానిస్తున్న కొప్పుల రాజశేఖర్

ధారూర్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 02)ః మండలపరిదిలోని రుద్రారం గ్రామంలో గత 10 సంవత్సరాలుగా మద్యపాన నిషేధం అమలవుతున్నది. ఈ గ్రామాన్ని ఆదివారం దిశా కమిటీ మెంబర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలోని యువతను అభినందిస్తూ ఈ మంచి కార్యానికి నాందిపలికిన వారికి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటయ్య మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాలో మద్యం నిషేధం జరుగుతున్న గ్రామాల్లో దిశా కమిటీ మెంబర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి సందర్శించడం, ఈ కార్యక్రమాన్ని ప్రోత్సహించటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అందులో భాగంగా నాలుగు రోజుల క్రితం పులిమద్ది గ్రామం, ధారూర్ మండలంలోని ఘట్టే పల్లి గ్రామాన్ని కూడా సందర్శించడం జరిగిందన్నారు. మా గ్రామాన్ని కూడా సందర్శించండని కోరగా గ్రామానికి రావడం జరిగిందని తెలిపారు. ఇన్ని రోజులు మేము చేస్తున్నదాన్ని వచ్చి గుర్తించటం మాకు చాలా ఆనందంగా ఉందన్నారు. నేడు ప్రస్తుత సమాజంలో ఉన్న ఆర్థిక పరిస్థితుల దృశ్య ఎక్కువ శాతం మంది మద్యానికి బానిసలై ఆర్థికంగా నష్టపోయి కుటుంబాల మధ్య గొడవలు జరిగి రోడ్డు పాలవుతున్నారని అన్నారు. మా గ్రామంలో పీర్ల పండుగ రోజు సారాయి అమ్మే వారిపై దాడి జరిగిందని గ్రామస్తులపై కూడా జరిగిందని దీంతో సారాయి అమ్మకం నిషేధం తర్వాత గ్రామంలో షాపుల్లో మద్యం అమ్మకం మొదలు అయింది. మద్యపానాన్ని కూడా నిషేధించాలని గ్రామ పెద్దలు యువత అంతా కలిసి 2014వ సంవత్సరంలో గ్రామంలో ఎవరైనా మద్యం అమ్మినచో 50,000 రూపాయల జరిమానా మద్యం తాగిన 5000 రూపాయల జరిమానా అని తీర్మానించి ధరూర్ పోలీస్ స్టేషన్కు వెళ్లి చెప్పి గ్రామంలో ఈ యొక్క తీర్మానాన్ని అమలు చేయడం జరిగింది. అప్పటినుంచి ఇప్పటివరకు ఈ గ్రామంలో అందరూ తీర్మానానికి కట్టుబడి ఉన్నారు. మా గ్రామంలో ఉన్న ఎక్కువ శాతం మంది యువత మద్యం విక్రం చేయకుండా ఎవరు మద్యం తీసుకోకుండా చాలా జాగ్రత్తలు తీసుకొని ఊరిలో అందరూ మంచిగా కలిసికట్టుగా ఉండేలా చేయడం జరిగిందని సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం దిశా కమిటీ మెంబర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాలోని కొన్ని గ్రామాల్లో మద్యం ఏరులై పారుతుంది అని తెలిపారు. మద్యానికి ఎక్కువ శాతం యువత బానిసై అనారోగ్యానికి గురవుతున్నారని ఆయన తెలిపారు. ప్రభుత్వ విధానాల పైన ప్రజలు చైతన్యవంతులై ప్రశ్నించాలి, అవసరమైతే పెద్ద ఎత్తున ఉద్యమం చేయవలసిన అవసరం ఉందని అన్నారు. ఈ రుద్రారం గ్రామంలో యువత మద్యపాన నిషేధం విధించి చాలా మంచి కార్యక్రమం నిర్వహిస్తున్నారని, ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయడం వల్ల యువత దేశానికి ఎంతో మేలు చేసిన వారు అవుతారని తెలిపారు. ఈ గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని చుట్టుపక్కల ఉన్న గ్రామాల్లో కూడా ఇదే కార్యక్రమాన్ని యువత నిర్వహించడం వల్ల చాలా గ్రామాల్లో మార్పు వస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మోహన్ రెడ్డి, జి యాదగిరి, ప్యాట శంకర్,సుధికర్ ఆచార్య,విజయలక్ష్మి, వెంకటయ్య, రామచంద్రయ్య, అనిల్ కుమార్,బి.వెంకటయ్య, గోరయ్య, కే శ్రీనివాస్, జి మల్లేష్, గ్రామ పెద్దలు,యువత,మహిళలు పాల్గొన్నారు.

# నేటి నుంచి కోదండ సీతారామ స్వామి బ్రహ్మోత్సవాలు

## ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి...



ఆలయంలో కొలువైన విగ్రహమూర్తులు



ఆలయ ధర్మకర్త రమేషాచార్యులు

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 02): కుల్కచర్ల మండల పరిధిలోని పుట్టాపహాడ్ (వాల్మీకగిరి) గ్రామంలో నేటి నుంచి మూడు రోజులు పాటు జరిగే శ్రీ కోదండ సీతారామ స్వామి బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు ఆలయ ధర్మకర్త విశ్వకర్మ రమేశా చార్యులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... శ్రీ శంకరాంబ యోగిని (వేముల ఆశ్రమం), శ్రీనివాసాచార్యులు (ఎదిరే) సమబక్షంలో నేడు ఉదయం, సుప్రభాతం, అఖంద దీ పారాధన, దళశారాధన, శ్రీ గణపతి పూజ, నవగ్రహ పూ జ, సీతారామ, శ్రీ హన్ మాన్, క్రీ గాయత్రి దేవి, శివలింగ పూజ, నాగదేవత, రేణుక ఎల్లమ్మ దేవత శ్రీ వీరహన్ మాస్, శ్రీ గురుదత్తా, సర్వదేవతా పూజలు, ధ్వజారో హణములు కార్యక్రమాల అనంతరం రాత్రికి పల్లకిసేవా, భజనలు, సత్సంగములు సాంస్కతిక కార్యక్రమాలు, 4న శ్రీ సీతారామ కళ్యాణ మహోరీత్సవం రాత్రికి పల్లకి సేవా, భజనలు, సత్సంగములు, పొంస్కతిక కార్యక్రమాలు తెల్ల వారుజామున రథోత్సవం 5న మహాపూజలు, సాయం త్రం పల్లకి సేవా" శకటోత్సవం" (బండ్లు తిరుగుట) చక్ర తీర్థం, మంగళహారతితో ఉత్సవాలు ముగుస్తాయని తెలి పారు. ప్రతిరోజు రాత్రి అఖండ భజన కార్యక్రమాలు నిర్వ హించబడతాయని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి, ఇద్దరికి తీవ్ర గాయాలు





శామీర్ పేట, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 02)ః

మూడు చింతలపల్లి మండలం కేశవరం గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు బైక్ పై ప్రయాణిస్తున్న సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరో ఇద్దరికి తీవ్ర గాయాలు తగిలాయి. శామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం ఈ ఘటన చోటుచేసుకుంది. గ్రామస్థుల కథనం ప్రకారం, మణిదీప్ తన కొత్త పల్సర్ 220 బైక్ పై స్నేహితులు బన్నీ యాదవ్ (22), మధుతో కలిసి మూడు చింతలపల్లి మండల కేంద్రానికి వెళ్లాడు. తిరుగు ప్రయాణంలో బన్నీ యాదవ్ బైక్ నడుపుతుండగా, త్రిపుల్ రైడింగ్ చేస్తూ గ్రామ శివారులోని మూలమలుపు వద్ద అదుపు తప్పి బైక్ నుంచి పడిపోయారు. ఈ ప్రమాదంలో బన్నీ యాదవ్ అక్కడికక్కడే మృతి చెందగా, మణిదీప్, మధులకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్న ఫారెస్ట్ అధికారులు



పట్టుబడ్డ ట్రాక్టర్లు.

ధారూర్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 02)ః

అనుమతులు లేకుండా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను శనివారం రాత్రి రాస్నం అటవీ ప్రాంతం లో, దారుర్ రేంజ్ సిబ్బంది గస్తీ తిరుగుచుండగా పట్టుకున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా అటవీ మార్గం గుండా దేవనూరు వాగు నుండి ఇసుకను ధారూర్ కు ట్రాక్టర్లు ఎపి 28ఎక్స్9345,టిఆర్ ద్వారా తరలిస్తుండగా వాటిని ఫారెస్ట్ అధికారులు స్వాదీనం చేసుకున్నారు. అనంతరం సీజ్ చేసి చట్టప్రకారం వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ ఇసుకను తరలిస్తున్న వారు యాలాల మండలం దేవనూరు గ్రామానికి చెందిన పాషా,నరేందర్ గా గుర్తించారు. ఈ సందర్భంగా ఎఫ్ ఆర్ వో రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ... ఎలాంటి అనుమతులు లేకుండా అటవీ ప్రాంతం నుండి ఇసుక తీయటం, తరలించటం చట్టావ్యతిరేకం. ఇట్టి గస్తీ లో వీరబాబు, ఎఫ్‌బిఓ ఒమీర్, అఫ్రీద్ శ్రీదర్ పాల్గొన్నారు.

# వార్డు అభివృద్ధికి కౌన్సిలర్‌గా రమాదేవి మహిపాల్‌గౌడ్ ఎంతగానో కృషి చేశారు

● ఘట్‌కేసర్ మున్సిపల్ తాజా మాజీ కౌన్సిలర్ కొమ్మగొని రమాదేవి మహిపాల్‌గౌడ్‌ను సన్మానించిన ప్రేమ హస్తం ఫౌండేషన్ వ్యవస్థాపకులు దార్ల విజయ్

ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి, 02):

వార్డు అభివృద్ధికి కౌన్సిలర్‌గా కొమ్మగోని రమాదేవి మహిపాల్‌గౌడ్ ఎంతగానో కృషి చేశారని ప్రేమహస్తం ఫౌండేషన్ వ్యస్థాపకులు దార్ల విజయ్-ఎలిజబెత్ కొనియాడారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ రెండవ వార్డు కౌన్సిలర్‌గా పదవికాలం పూర్తి చేసుకున్న కొమ్మగోని రమాదేవి మహిపాల్‌గౌడ్‌ను ఆ వార్డులోని ప్రేమ హస్తం ఫౌండేషన్ (చర్చి) ఫాస్టర్ దార్ల విజయ్ దంపతులు తాజా మాజీ కౌన్సిలర్ రమాదేవి మహిపాల్‌గౌడ్ దంపతులను శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా దార్ల విజయ్ దంపతులు మాట్లాడుతూ కౌన్సిలర్‌గా రమాదేవి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించి, వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచారని అన్నారు. తమ చర్చి సమపంలో పొంగిపొర్లిన డ్రైనేజీ సమస్యను పరిష్కరించారని, మట్టి రోడ్లను బీటీ, సీసీ రోడ్లుగా మార్చారని, ఎన్నుకున్న ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకండా వార్డు అభివృద్ధికి రమాదేవి మహిపాల్‌గౌడ్ అహర్నిలు కృషి చేశారని కొనియాడారు. భవిష్యత్‌లో ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.

# కుష్టు వ్యాధిని నిర్మూలిద్దాం...

ముషీరాబాద్/ రవీంద్రబాద్ మేజర్ న్యూస్ :సంచాలకలు, ప్రజా ఆరోగ్యం కుటుంబ సంక్షేమ కార్యాలయములో నిర్వహించిన స్పర్శ లెప్రొసి అవగాహన సదస్సులో డాక్టర్ బి. రవీంద్ర నాయక్ గారు మాట్లాడుతూ తెలంగాణ స్టేట్లో జాతీయ కుష్టు నిర్మూలనా కార్యక్రమములు విరివిగా జరిగినందున 1983 సంవత్సరములో బహుళ ఔషద చికిత్స ప్రారంభమయ్యేనాటికి రాష్ట్రములో వ్యాధిగ్రస్తుల తీవ్రత ప్రతి పదివేలమంది జనబాలలో 106 కాగా అదినేడు 0.44 కు తగ్గి, తెలంగాణ స్టేట్ , కుష్టు వ్యాధి నిర్మూలనలో పురోగతిచెంది కుష్టువ్యాధి ని ఎలిమినేట్ (దూరము) చేస్తున్న స్టేట్ గా 2005వ సంవత్సరమునుండి నేటివరకుగుర్తింపు పొందడమే కాక ఆగుర్తింపును అలాగే నిలబెట్టుకుంటునే ఉన్నది. అందుకు కృషి చేసిన సిబ్బందిని కొనియాడరు. డాక్టర్ డి. జాన్ బాబు స్టేట్ లెప్రొసి ఆఫీసర్ మాట్లాడుతూ స్టేట్‌లో కుష్టు వ్యాధి నిర్మూలనా **కార్యక్రమవిధులు:** ముఖ్యముగా కుష్టు వ్యాధిగ్రస్తులను కనుగొని వారికి ఉచిత బహుళ ఔషద చికిత్స అందజేయడము, వ్యాధిగ్రస్తులలో అంగ వైకల్యనిర్మూలన - పునరావాసం కోసం వైద్యపరమైన చెర్యలుచేపట్టడం, అందుబాటులో యున్న మానవ వనరులలో శిక్షణ (ట్రైనింగ్) ద్వారా నైపుణ్యత పెంచుట, సరిఅయిన సమాచారం, ఆరోగ్య విద్యా విజ్ఞానము, పెద్దఎత్తున ప్రచారము ద్వారా అవగాహ నా కార్యక్రమాలు చేపట్టడమువలన ఈపురోగతి సాదించమని అన్నారు. రాష్ట్ర ములో అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, ఉప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, ప్రభుత్వ ఆసుపత్రిలలో, ఏరియా ఆసుపత్రిలలో, జిల్లా ఆసుపత్రిలలో, భోధన ఆసుపత్రిలలో (టీచింగ్ హాస్పిటల్స్ లో )వ్యాధిగ్రస్తులకు ఉచిత చికిత్స, సేవలు మరియ కౌన్సిల్లింగ్ ఇవ్వడము జరుగుచున్నది అన్నారు. ఈ కార్యక్రమంలో డా. జి డి నాయుడు సెక్రెటరీ హిందూ కుస్ట్ నివారన్ సంఘ్, డాక్టర్ ప్రదీప్ కుమార్, వనిత పారా మెడికల్ ఆఫీసర్, ఫిజియో థెరపిస్ట్ పార్థసారథి, డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్స్ రాధా కిషన్,జి. వి రమణ, అనిత, రమేష్ నాయక్, సకలా రెడ్డి, లింగ్య నాయక్ , దేవిసింగ్, జ్యోతి బాయి, ధరణి కుమార్, రవీందర్ రెడ్డి, జాఫర్, నరసింహ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు .

# బడ్జెట్‌లో తెలంగాణకు తీరని అన్యాయం

● మేడ్చల్ ఎఎంసి చైర్మన్ నర్సింహులు యాదవ్



శామీర్ పేట, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 02)ః కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.నిర్వచనీయంగా, ఎన్నికలు జరిగే రాష్ట్రాలకు మాత్రమే ప్రాధాన్యతనిస్తూ, ఎన్డీఏ భాగస్వామ్య రాష్ట్రాలకు నిధుల కేటాయింపులు జరగడాన్ని ఆయన తప్పుబట్టారు. తెలంగాణ రాష్ట్రం కేంద్ర జీడీపీలో 5శాతం వాటా కలిగి ఉన్నప్పటికీ, బడ్జెట్‌లో ప్రాధాన్యం ఇవ్వకపోవడాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు.

**నర్సింలు యాదవ్ విమర్శలు:**

తెలంగాణ ప్రజల నుండి పన్నుల రూపంలో రూ. 26 వేల కోట్లు కేంద్రానికి వెళ్లినా, నిధుల కేటాయింపుల్లో చిన్నచూపు చూడడం అన్యాయమని అన్నారు.రాష్ట్రానికి చెందిన 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్నా, అందులో ఇద్దరు కేంద్ర మంత్రులుగా ఉన్నా, తెలంగాణకు తగిన నిధులు కేటాయించకపోవడం గర్హనీయమన్నారు. రాజకీయ కారణాలతో కేంద్రం తెలంగాణను విస్మరించిందని, మోదీ సర్కార్ రాష్ట్ర ప్రజలకు ద్రోహం చేసిందని ఆరోపించారు.రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చిన విజ్ఞప్తులను పట్టించుకోకుండా, కేంద్రం అన్యాయంగా వ్యవహరించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రమంత్రి స్పందించాలని డిమాండ్తెలంగాణకు రావాల్సిన నిధులు వెంటనే కేటాయించాలని డిమాండ్ చేస్తూ, కేంద్ర మంత్రులు దీనిపై స్పష్టత ఇవ్వాలని ఎఎంసి చైర్మన్ నర్సింలు యాదవ్ కోరారు.

# రాజీపడితే బ్రతకలేము... ఏదైన సరే పోరాడి సాధించుకోవాలి

● దివ్యానగర్ ప్లాట్స్ అండ్ హౌస్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు నల్ల మల్లారెడ్డి

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 02) :

రాజీ పడితే బ్రతకలేమని, పోరాడి సాధించుకోవాలని దివ్యానగర్ ప్లాట్స్ అండ్ హౌస్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు నల్ల మల్లారెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ కాచవాని సింగారం పరిధి దివ్యానగర్ కమ్యూనిటీ భవనం అవరణలో అసోసియేషన్ అధ్యక్షుడు సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మల్లారెడ్డి పాల్గొని మాట్లాడుతూ తమ రక్షణ కోసం ఏర్పాటు చేసుకున్న ప్రహారి గోడల వలన ఎవరికి వచ్చే నష్టం లేనప్పటికి హైడ్రా అధికారులు ఏకపక్షంగా కొంత మంది పిర్యాదును పరిగణలోకి తీసుకొని కోర్టు ఆదేశాలను సహితం లేక్క చేయకుండా హైడ్రా అధికారులు కూల్చి వేయడం పై మండిపడ్డారు. అసోసియేషన్ సభ్యులు ఐక్యతతో సమస్యలపై పోరాడాలని, తన సహకారం ఎప్పుడు ఉంటుందని తెలిపారు. అనంతరం అసోసియేషన్ అధ్యక్షుడు సంపత్ రెడ్డి మాట్లాడుతూ దివ్యానగర్ ఫెజ్ 6 సంబంధం లేకున్నా హైడ్రా అధికారులు గేట్లు కూల్చివేశారని, హైడ్రా అధికారులు ఏకపక్షంగా వ్యవహరించారని అన్నారు. రక్షణ కోసం ఏర్పాటు చేసుకున్న గోడలు కూల్చడంతో ఫారెస్ట్ నుండి ఏలాంటి జంతువులు వస్తాయోనని, దొంగల భయంతో ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని, కొంత మంది పిర్యాదును పరిగణలోకి తీసుకోని ఇలాంటి చర్యలు దిగడం బాధ్యత గల అధికారులకు తగదని అన్నారు. అసోసియేషన్ సభ్యులు పెద్ద ఎత్తున్న హైడ్రా కార్యలయానికి వెళ్ళి మన అభ్యర్థనలను వినిపించాల్సిన అవసరం ఎంతైన ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యవర్గం సభ్యులు, ప్లాట్స్ అండ్ హౌస్ ఓనర్స్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నల్ల మల్లారెడ్డి.




సమావేశంలో మాట్లాడుతున్న సంపత్ రెడ్డి.

# న్యాయం మనవైపే ఉంది ఏకశీల నగర్

● ప్లాట్ల ఓనర్స్ ఐక్యతతో న్యాయ పోరాటం సాగించాలి


ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 02) : న్యాయం మనవైపే ఉంది కావున ఏకశీల నగర్ ప్లాట్స్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అధైర్యపడకుండా ఐక్యతతో న్యాయ పోరాటం సాగించాలని హైకోర్టు న్యాయవాది జుబేర్ అక్రమ్ అన్నారు. పోచారం మున్సిపాలిటీ కొర్రెముల పరిధి ఏకశీల నగర్ ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ కార్యలయం వద్ద ఆదివారం ప్లాట్స్ ఓనర్స్‌తో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్లాట్ ఓనర్స్ అధైర్యపడకుండా నిరంతరాయంగా న్యాయ పోరాటం సాగిస్తుండాలని సూచించారు. న్యాయ స్థానంలో అన్ని అవకాశాలు మనకే ఉన్నాయని, మనలో ఐక్యతను చెడగోట్టి లబ్దిపొందడానికి కొంత మంది వ్యక్తులు కుట్రలు చేస్తున్నారని, అలాంటి వాటికి లొంగకుండా న్యాయ పోరాటం కొనసాగించాలని సూచించారు. ఎల్ఆర్ఎస్ ఉన్న వారు ఇంటి నిర్మాణానికి మున్సిపాలిటీ లో అనుమతులు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు మాణిక్యాల్ రావు, ఉపాధ్యక్షుడు శివారెడ్డి, అసోసియేషన్ సభ్యులు విజయ సేనారెడ్డి, ముత్తారెడ్డి, శ్రీనివాస్, అమీర్ అక్రం, బాలరాజు, ప్లాట్ ఓనర్స్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జుబేర్ అక్రమ్.

# సూర్య యూత్ ఆధ్వర్యంలో పోచారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్, వైస్ చైర్మన్‌లకు ఘన సన్మానం

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 02) :
పోచారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, కౌన్సిలర్ నల్లవెల్లి లక్ష్మీశేఖర్ ముదిరాజ్‌కు ఐదేళ్ళ పదవి కాలం ముగియడంతో ఆదివారం అన్నోజిగూడ యాదాద్రీ పార్కు వద్ద సూర్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాలువాలతో సత్కిరించి పూలబోకే అందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఘట్‌కేసర్ రైతు సహకార సంఘం మాజీ డైరెక్టర్ బోయపల్లి సత్తిరెడ్డి, నాయకులు యంజల భాస్కర్ గౌడ్, కె.ఎం.రెడ్డి, జితేందర్ నాయక్, బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి, ఆకిటి బాల్‌రెడ్డి, శివాజీ ముదిరాజ్, రాంరెడ్డి, జవాజీ అశోక్, ఉసికె రాఘువేందర్ రెడ్డి, అర్జున్ రెడ్డి, రమేష్, తిరుమల్ రెడ్డి, ఏ.కృష్ణ, కే.శ్రీనివాస్, లోకేష్ రెడ్డి, అల్వాల సంతోష్, చిరంజీవి, బాలరాజ్, రఘురాం రెడ్డి, నల్లవెల్లి మురళి ముదిరాజ్, శ్రీధర్ గౌడ్, శ్రీకాంత్, విక్రమ్ గౌడ్, హరీష్, వినయ్, యశ్వంత్, భావని శంకర్, సాయి ప్రణత్ రెడ్డి, హరి, శివ, టోనీ తదితరులు పాల్గొన్నారు.



మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ రెడ్యా నాయక్, మాజీ కౌన్సిలర్‌ను సన్మానించిన సూర్య యూత్ నాయకులు.

## కేంద్ర ప్రభుత్వ నిధులతో గ్రామాలు అభివృద్ధి

● బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు సంధీఫ్‌కుమార్

పెద్దేముల్ , మేజర్‌న్యూస్( పిబ్రవరి02): కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంకేమపథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు సంధీఫ్‌కుమార్ అన్నారు. అదివారం పెద్దేముల్ మండల మంబాపూర్ గ్రామంలో ఎంపీ ప్రత్యేక నిధులతో మంజురైన సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడి నేతృత్వంలో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. రాబోవు రోజుల్లో పల్లెల్లో బీజేపీ జెండా ఎగురవేయడం ఖాయమన్నారు. ప్రతి ఒక్కరు నరేంద్ర మోడి నాయకత్వంను కోరుతున్నారని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ బూత్ అధ్యక్షుడు నరేందర్,పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, దస్తప్ప, దాస్,భీమప్పతో పాటు తదితరులు పాల్గోన్నారు.





పెద్దేముల్ మండల మంబాపూర్‌లో సీసీ రోడ్డు పనులు ప్రారంభం చేస్తున్న సంధీఫ్‌కుమార్

## లక్ష డప్పులు ... వేల గొంతుల వాల్ పోస్టర్ విడుదల



పెద్దేముల్‌లో పోస్టర్‌ను అవిష్కరిస్తున్న ఎమ్మార్పి ఎస్ నాయకులు

పెద్దేముల్ , మేజర్‌న్యూస్( పిబ్రవరి02):
పిబ్రవరి 7న ఛలో హైద్రాబాద్‌లో జరుగు మాదిగల అస్తిత్వమైన లక్షలాది డప్పులు... వేల గొంతుల సాంస్కృత మహ ప్రదర్శన పోస్టర్, కరపత్రాన్ని అదివారం మండల కేంద్రంలోని అంబెద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పి ఎస్ జిల్లా అధ్యక్షుడు కోడిగంటి మల్లిఖార్జన్ మాదిగ ,జిల్లా ప్రధాన కార్యదర్శి స్వామి దాస్ మాదిగ సమక్ష్యంలో అవిష్కరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.పెద్దేముల్ మండల వ్యాప్తంగా ఉన్న మాదిగ మరియు మాదిగ ఉప కులాలు ప్రజల సంకన డప్పుతో హైద్రాబాద్‌కరు పయనం కావాలని మన అకాక్షనే కెరవేర్చుకోవాలని కోరారు.ఎమ్మార్పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ పిలుపు నివ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో బాలు మాదిగ,గోపాల్ మాదిగ,రాజు మాదిగతో పాటు తదితరులు పాల్గోన్నారు.

## ఘనంగా శాంతి, గీత యజ్ఞం



కొడంగల్, ఫిబ్రవరి 2 (మేజర్‌న్యూస్): కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని చిలుముల్‌మైలారంలో శ్రీగీత జ్ఞాన భక్త మండలి హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ జగద్గురు రాములు జన్మదిన మహోత్సవం సందర్భంగా శాంతి, గీత యజ్ఞం ఘనంగా నిర్వహించారు. మూడు రోజుల పాటు నిర్వహించిన కార్యక్రమాలకు వివిధ గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ఆదివారం శ్రీ శ్రీ సద్గురు రామబ్రహ్మానంద స్వామి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ భగవాన్ ఆలయ నిర్మాణ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## వేరుశనగ గరిష్ట ధర 6389.

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మార్కెట్ యార్డులో వేరుశనగ గరిష్ట ధర 6389, మోడల్ ధర 6069, కనిష్ట ధర 4069 ధర పలికింది. 316 మంది రైతులు 3760 క్వింటాల వేరుశనగను మార్కెట్ యార్డులో విక్రయించారు, మార్కెట్ యార్డ్ ఆధ్వర్యంలో మధ్యాహ్నం రైతులకు భోజనం ఏర్పాటు చేశారు, త్రాగునీరు సదుపాయం కల్పించారు.

## సీఎం సహాయనిధి పేదలకు అండ.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** సీఎం సహాయనిది పేదలకు అండ అని మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో సంజాపూర్ గ్రామానికి చెందిన దొడ్ల పర్వతాలు అనే వ్యక్తి అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సీఎం సహాయ నిధి కింద 40వేల ఎల్ ఓసి చెక్కును మంజూరు చేయడంతో ఆదివారం బాధిత కుటుంబ సభ్యులకు మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ అందజేశారు, ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, చిత్తారి శీను, లక్ష్మయ్య, ఆంజనేయులు, అల్లాజి, యాదయ్య, జంగయ్య, హుస్సేన్, తిరుపతి, శివ, చిరంజీవి, తదితరులు ఉన్నారు.

## లక్ష్మారెడ్డి జన్మదిన సందర్భంగా రక్తదానం చేద్దాం
### బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మాడేమోని నర్సింహులు



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** నేడు మాజీ మంత్రివర్యులు లక్ష్మారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మాడెమోని నర్సింహులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే, నాయకులు, కార్యకర్తలు, లక్ష్మారెడ్డి అభిమానులు పెద్ద ఎత్తున జన్మదిన వేడుకలకు హాజరై రక్తదానం చేయాలని కోరారు, 9-00 గంటలకు నవాబుపేట్ మండల కేంద్రంలోని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కటింగ్ కార్యక్రమం చేసి ర్యాలీగా జడ్చర్ల పట్టణంలోని ప్రేమ్ రంగా గార్డెన్ లో నిర్వహించే జన్మదిన వేడుకలు, రక్తదాన శిబిరానికి వెళ్లాలని,ఈ కార్యక్రమానికి మాజీ జడ్పీటీసీలు, మాజీ యంపిపిలు, మాజీ వైస్ యంపిపిలు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్స్, వైస్ చైర్మన్ లు,మాజీ ముడా డైరెక్టర్ లు.సింగిల్ విండో వైస్ చైర్మన్, డైరెక్టర్ లు, మాజీ మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ లు, సభ్యులు, మాజీ యంపిటిసిలు, మాజీ సర్పంచులు,మాజీ ఉప సర్పంచ్ లు,వార్డు సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు అనుభంద సంఘాల సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ యూవత విభాగం, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, రైతులు, మహిళాలు, అందరూ తప్పకుండా హాజరు కాగలరని ఆయన కోరారు.

## ఈనెల7న "లక్ష డప్పులు-వెయ్యి గొంతులు"



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** ఎస్సీ రిజర్వేషన్లను ఏబీ సీడీలుగా వర్గీకరించాలని, సుప్రింకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు'మందకృష్ణ మాదిగ' ఈనెల (ఫిబ్రవరి) 7న హైదరాబాద్ లో తలపెట్టిన 'లక్ష డప్పులు వెయ్యి గొంతులు'కార్యక్రమ గోడ పత్రికను ఆదివారం మండల కేంద్రంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చౌరస్తాలో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో నవాబుపేట్ మాజీ యంపిపి కర్రోళ్ల శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు శాంతయ్య,నాయకులు శంకర్, ఆనంద్, బక్కబాలయ్య, అమ్మాపూర్ నరసింహులు, సిద్దోటం బాలరాజ్, కోస్గి కుమార్,కాకర్జల పరుశరాములు, బాలయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల ఆశలు నెరవేర్చే బడ్జెట్ ఇది

### - బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సోమశేఖర్ గౌడ్, మండల మాజీ అధ్యక్షులు శ్రీనివాసులు







**కృష్ణ మేజర్ న్యూస్ :** అభివృద్ధి చెందే దేశంగా భారత్ ను తీర్చిదిద్దడంలో ప్రధాని మోదీ విజన్ కు ఈ బడ్జెట్ అద్దం పడుతుందని పేద ప్రజల ఆశలు, కలలు నెరవేర్చే బడ్జెట్ అని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సోమశేఖర్ గౌడ్,మాజీ మండల అధ్యక్షులు శ్రీనివాసులు, అద్యక్షులు నల్లే నర్సప్ప అన్నారు. ఆదివారం మండలంలో పత్రిక సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ శనివారం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్ మధ్యతరగతి, ప్రజలకు ఉద్యోగల, ఉపాధ్యాయులకు రూ.12 లక్షల వరకు నో టాక్స్ రిలీఫ్ ను అందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్ ప్రతి భారతీయుడి కలలను నెరవేరుస్తుందని అన్నారు. నిరుద్యోగులు, రైతులు గ్రామీణ అభివృద్ధి కొరకు అధిక ప్రాధాన్యం ఇచ్చి బడ్జెట్లో తగిన నిధులు కేటాయించి కేంద్ర ప్రభుత్వం అన్ని రంగాలను దృష్టిలో పెట్టుకుని పేదలకు అండగా బడ్జెట్ రూపొందడం , ప్రజల మధ్య మరింత డబ్బు చలామణి అవుతు ఆయా రంగాల్లో పెట్టుబడులకు ఊతం ఇస్తుందన్నారు. ఈ బడ్జెట్ దేశ అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న పేద కుటుంబాల ఆశయాలు వారి కలలకు ఊరట లభించిందని అన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం,వికసిత్ భారత్ లక్ష్యానికి ఒక ముందడుగు ఈ బడ్జెట్ అని అన్నారు. దేశ అభివృద్ధికి దోహదపడే ఈ బడ్జెట్ ను రూపొందించినందుకు ఆర్థిక మంత్రి , దీని రూపకల్పనలో పాలుపంచుకున్న ఆర్థిక శాఖ బృందానికి ప్రధానమంత్రి మోడీ కి కృతజ్ఞతలు తెలిపారు. అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు దేశ అభివృద్ధి కేవలం భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమని జిల్లా ఉపాధ్యక్షులు,మాజీ మండల అధ్యక్షులు, అద్యక్షులు పేర్కొన్నారు. నరేంద్ర మోడీ నేతృత్వంలో విజన్తో కేంద్ర ప్రభుత్వం 2047 నాటికి పూర్తి బాటలు వేస్తూ వికసిత్ భారతే లక్ష్యంగా పనిచేస్తుందన్ని వారు పేర్కొన్నారు.

# ఇది కార్పొరేట్ల అనుకూల బడ్జెట్ - తెలంగాణ ఊసే లేని బడ్జెట్

### - ప్రజా వ్యతిరేక బడ్జెట్ ను సవరించండి
### - సిపిఎం జిల్లా కార్యదర్ శివర్ధం పర్వతాలు




**నాగర్ కర్నూలు ,మేజర్ న్యూస్:** కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ 2025-26 సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ ఇది. బడా కార్పొరేట్ల ప్రయోజనాలను కాపాడే బడ్జెట్గా వున్నది. సామాన్య ప్రజలకు నేరుగా లబ్ది కల్పించేందుకు ఎటువంటి ప్రసంగమూ, పథకం లేదు. వేతన జీవులను పెద్దఎత్తున సంతృప్తి పరుస్తామని చెప్పి ముష్టి వేసినట్లు ఊరట కల్పించారు. దేశ ప్రజల (కార్పొరేట్లు) బడ్జెట్ అని ప్రధాని మోడీ గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా వున్నది. ప్రజా వ్యతిరేకంగా వున్న బడ్జెట్ను నిరసిస్తూ ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్ధంపర్వతాలుమాట్లాడుతూ రాష్ట్రంలో ఇద్దరు బిజెపి మంత్రులు, 8మంది పార్లమెంట్ సభ్యులు వున్నప్పటికీ రాష్ట్రానికి రావాల్సిన నిధులనురాబట్టలేకపోయారు. రాష్ట్ర విభజన హామీలు గాలికొదిలేశారు. ఆదిలాబాద్లో సిసిఐ ఫ్యాక్టరీలు, రాష్ట్రంలో విమానాశ్రయాల ఏర్పాటుకు రైల్వేకోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, ఐఎఫ్ఎం, హైస్పీడ్ రైల్వే ట్రాక్లకు నిధుల ఊసే లేదు. అదేవిధంగా మాచర్ల గద్వాల లైన్ చర్చ కూడా రాలేదని రాబోవు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కొన్ని రాష్ట్రాలకు మాత్రమే నిధులు కేటాయించారు. రు.50,65,345 కోట్లతో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో రు.12,76,338 కోట్లు, అనగా 25.2 శాతం వడ్డీల చెల్లింపుకే కేటాయించారు వ్యవసాయ రంగానికి గతం కన్నా రు.10వేల కోట్లు తగ్గించారు. ఎరువుల సబ్సిడీకి రు.11వేల కోట్లు తగ్గించారు. ప్రధాని మోడీ దేశంలో 25 కోట్ల మందిని దారిద్రరేఖకు ఎగువకు తెచ్చామని చెబుతూనే, 2029 వరకు 80 కోట్ల మందికి 5 కిలోల చొప్పున రేషన్ షాపుల ద్వారా ఉచిత బియ్యం పంపిణీ చేస్తామన్నారుఉపాధి హామి పథకానికి 2023-24లో 89,154 కోట్లు ఖర్చు చేయగా, ప్రస్తుత బడ్జెట్లో రు.86వేల కోట్లు మాత్రమే కేటాయించారు. దళిత, గిరిజనులకు బడ్జెట్, సబ్ప్లాన్ క్రింద చేసినకేటాయింపులు ఆ వర్గాల అభివృద్ధికి ఏమాత్రంఉపయోగపడడం లేదు ఈ వర్గాలకు కేటాయించిన నిధులను నోడల్ ఆఫీసర్ ద్వారా ఆవాసాలు, రహదారులు, త్రాగునీరు, విద్య, వైద్య సౌకర్యాలు కల్పించినచో ఆ వర్గాల్లో కొంతమేరకైనా అభివృద్ధి జరుగుతుంది.దళితులకు 16శాతం కేటాయించాల్సి వుండగా, 5శాతం నిధులు మాత్రమే కేటాయించారు. గిరిజనులకు 7శాతం నిధులు కేటాయింపునకు బదులు 2శాతం కేటాయించారు. విద్య, వైద్య రంగాలకు చాలా స్వల్పంగా కేటాయింపులు 3శాతానికి లోపే కేటాయింపులు వున్నాయి. పారిశ్రామిక రంగం ఉత్పత్తికి బడ్జెట్ కేటాయింపులు పెంచాలి. కార్పొరేట్లకు పన్ను రాయితీలు, బ్యాంకుల అప్పుల ఎగవేతకు అవకాశం కల్పిస్తూ తయారు చేసిన ఈ బడ్జెట్ను పారిశ్రామిక, వ్యవసాయ అభివృద్ధికి అనుకూలంగా తీర్చిదిద్దాలి. వలసలను, ఆత్మహత్యలను నిరోధించే విధంగా బడ్జెట్ను రూపొందించాలని కేవలం ఆంధ్రప్రదేశ్ బీహార్ రాష్ట్రాలను పరిగణలోకి తీసుకోకుండా రాష్ట్రంలో వెనుకబడిన తెలంగాణ లాంటి ప్రాంతాలను కూడా పరిగణలోకి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాసులు జిల్లా కమిటీ సభ్యులు పొదిల రామయ్య గుంపల్లి అశోక్ నాయకులు వెంకటేష్ మధు సత్యం చారి ఆంజనేయులు లక్ష్మయ్య నరసింహ భాష వెంకటయ్య కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## తైక్వాండో కలర్ బెల్ట్ టెస్ట్ విజయవంతం



**నాగర్ కర్నూల్ : మేజర్ న్యూస్:** ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో బాయ్స్ హై స్కూల్ గ్రౌండ్లో తైక్వాండో విద్యార్థులకు కలర్ బెల్ట్ టెస్ట్ విజయవంతంగా నిర్వహించారుఈ బెల్ టెస్ట్ లో విద్యార్థులకు పంచెస్ ,బ్లాక్స్ , కిక్స్, పుంసే, వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచి బెల్ట్ సర్టిఫికెట్లు సాధించారు. ఎల్లో బెల్టు సాధించిన విద్యార్థులు :- టి. అనన్యశ్రీ , టి. నిత్ శౌర్య , నేహా , నమ్రుత్, ఎల్లో వన్ బెల్ట్ సాధించిన విద్యార్థులు :-ఎస్. దివిజ ,పి. అర్జున్, పి. సాయి మనస్విని, పి. సాయి మనోజ్ఞ , సి. సుమేధ , సి. సాయి మోక్ష గ్రీన్ బెల్ట్ సాధించిన విద్యార్థులు :- సి. ప్రణీత్, డి. వెంకటలక్ష్మి , గ్రీన్ వన్ బెల్ట్ సాధించిన విద్యార్థులు :- కె. రితిక విద్యార్థులకు సర్టిఫికెట్స్ లను నాగర్కర్నూల్ జిల్లా తైక్వాండో ప్రెసిడెంట్ తెప్ప శ్రీను నాగర్ కర్నూల్ జిల్లా తైక్వాండో జర్నల్ సెక్రటరీ రవికుమార్, నాగర్ కర్నూల్ జిల్లా తైక్వాండో ట్రెజరర్ మాస్టర్ స్వాతి చేతుల మీదుగా విద్యార్థులకు బెల్టు సర్టిఫికెట్లు అందజేశారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్, రాజాపూర్
గద్వాల జిల్లా :
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు
నారాయణపేట జిల్లా : ఊట్కూర్
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా :
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల, తిమ్మాజిపేట

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757